వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 12 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | జూన్ 2024 | వెల : రూ 10/-

# రైతన్నల కన్నీరు తుడుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు

## తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి

రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి Retd జడ్జ్ , కాంగ్రెస్ నాయకుడు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగిన తర్వాత ఏ లక్ష్యం కోసం తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామో, ఏ హక్కుల సాధన కోసం తెలంగాణ రాష్ట్రనికి ఉద్యమం నడిపించామో ఆ హక్కుల సాధనలో పది సంవత్సరాల ఫాసిష్ట ప్రభుత్వం తర్వాత మొట్టమొదటిసారి ప్రజల కోసం ప్రజాపాలన కొనసాగిస్తున్నటువంటి రైతు పక్షపాతి, రైతు సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్నటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు రేవంత్ రెడ్డి గారు నిన్న తెలంగాణలో ఉన్నటువంటి రైతన్న అప్పుల ఊబిలో కూరుకుపై వ్యవసాయం దండగా అనుకునే స్థితి నుంచి పండగలా చేసుకునే విధంగా వారి సమస్యలను వారి ఆర్థిక స్థితిగతులను అర్థం చేసుకున్న ముఖ్యమంత్రి గారు ఏదైతే ఎన్నికల సమయంలో ఏకకాలంలో 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని మాటిచ్చారు. ఆ మాట నిలబెట్టడం కోసం ప్రజాస్వామ్యంలో ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలి తప్ప రాజకీయాల కోసం కాదని నిన్న జరిగినటువంటి క్యాబినెట్ తీర్మానంలో ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసి అన్న మాట తప్పకుండా రేవంత్ రెడ్డి గారు 2018 సంవత్సరం నుండి 2023 వరకు ఎవరైతే రుణాలు తీసుకొని ఆర్థిక ఊబిలో కూర్కుపోయినటువంటి రైతన్న సన్నకారు చిన్న కారు రైతన్నలను ఆదుకోవాలనే సంకల్పంతో అనేక రకమైన ఆర్థిక భారాలు ఉండి గత పది సంవత్సరాలుగా ఆర్థిక విధ్వంసం జరిగి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి ప్రజాసంక్షేమాన్ని మరిచిన ప్రభుత్వాలకు బుద్ధి చెప్పే విధంగా ఈరోజు ఒక గొప్ప నిర్ణయం తీసుకొని ఇంకా వారిచ్చినటువంటి సమయం నెలరోజులు ఉన్నప్పటికి ముందుగానే ఈ నిర్ణయం తీసుకొని ఆ రైతుల కళ్ళలో ఆనందం చూడాలని రైతన్న కోసమే ఈ ప్రభుత్వము నిరంతరం శ్రమిస్తుందని వాళ్లకు మంచి ఫలితాలు సాధించే దిశలో ఎంత కష్టన్నైన ఎదుర్కొని ముందుకు సాగుతామని చెప్పి ఈ రోజు వారి పరిపాలన, రెండు లక్షల రూపాయలు రుణమాఫీ ప్రకటించడం రాజకీయ నిర్ణయాలలో ఒక మైలురాయి అని ఈ సందర్భంగాం భవిష్యత్తులో కూడా ఎన్నికల మ్యానిఫెస్ట్ లో పొందుపరిచినటువంటి అన్ని హామీలను కూడా ఇదే స్థాయిలో ప్రజలకు అందే విధంగా నిరంతరం కృషి చేస్తూ ఒకదాని వెనకాల ఒకటి నెరవేరుస్తామని అన్నారు. ఎలా ప్రజల హృదయాలలో సుస్థిరమైనటువంటి స్థానం సంపాదించుకునే దిశగా ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తూ ముందుకు పోతుందని ఈ సందర్భంగా అన్నారు కాబట్టి ప్రజలారా గమనించండి 10 సంవత్సరాల పాలనలో ప్రజలకు ప్రజాస్వామ్య వాదులకు అమరవీరుల కుటుంబాలకు పోరాటాలు చేసినటువంటి ప్రజానీకానికి అన్ని వర్గాల ప్రజలకు ప్రధానంగా రైతన్నకు చేసినటువంటి అన్యాయాన్ని గుర్తించి ఈరోజు కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వం పట్టం కట్టినటువంటి ప్రజల కోసం సంక్షేమం తప్ప వేరే యావా, వేరే ఆలోచన ప్రభుత్వానికి లేదు. కాంగ్రెస్ పార్టీని ఏ విధంగా అయితే ఇప్పుడు ఆశీర్వదించి ముందుకు నడిపించారో రానున్న కాలంలో కూడా ఇదే విధంగా ఆదరించాలని....

రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి
%=వే౦% జడ్జ్ , కాంగ్రెస్ నాయకుడు
కోరినడు





**తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి Retd జడ్జ్ , కాంగ్రెస్ నాయకుడు**

-మిగతా 2 లో

వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 12 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | జూన్ 2024 | వెల : రూ 10/-




# హెల్త్ టూరిజం హబ్‌గా తెలంగాణ

- శంషాబాద్ సమిపంలో సకల వసతులో మెడికల్ హబ్
- బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి సేవలకు ప్రశంసలు
- 24వ వార్షికోత్సవంలో పాల్గొన్న సిఎం రేవంత్ రెడ్డి

ప్రజా స్వేచ్ఛ-హైదరాబాద్,

తెలంగాణను మెడికల్ టూరిజం హబ్‌గా ఏర్పాటు చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇక్కడ అత్యంత అధునాతన ఆస్పత్రులు ఉన్నాయని, వాటిని కనెక్ట్ చేయాల్సి ఉందన్నారు. ఇందుకోసం మెడికల్ టూరిజం ప్రతిపాదన ఉందన్నారు. సీఎం హోదాలో తాను నిత్యం 18 గంటలు పనిచేస్తున్నానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ 24వ వార్షికోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆలోచనను కుటుంబ సభ్యులు కార్యరూపంలో పెట్టారని చెప్పారు. క్యాన్సర్ ను అరికట్టాలనేది గొప్ప ఆలోచన అని అన్నారు. భవిష్యత్ లోనూ బసవతారకంకు తోడుంటామని చెప్పారు. ఆస్పత్రి విస్తరణకు సహకరిస్తామని చెప్పారు. నిత్యం ఎంతో మందికి ఆస్పత్రి సేవలందిస్తుందని తెలిపారు.

-మిగతా 2 లో



## సింగరేణికి అండగా ఉంటా

-అనవసరంగా విమర్శలు చేస్తే సహించం
-సింగరేణిని మభ్య పెట్టి లబ్ది పొందిన బిఆర్ఎస్
-కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,
కేంద్రమంత్రిగా సింగరేణికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని కిషన్‌రెడ్డి తెలిపారు. శనివారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. 'సింగరేణి కార్మికులకు అన్ని రకాలుగా అండగా ఉంటానని అన్నారు.న సింగరేణిని రక్షించాల్సిన బాధ్యత 49 శాతం వాటా ఉన్న కేంద్రంపై కూడా ఉంది. ఆ సంస్థకు లాభం చేకూర్చే పని కేసీఆర్, కేటీఆర్, భారాస ప్రభుత్వం ఏనాడూ చేయలేదన్నారు. ఉద్యోగులకు, కార్మికులకు సొంత ఇంటి పథకం అంటూ

-మిగతా 2 లో



## తెలంగాణ అభివృద్దిని దెబ్బతీసిన కాళేశ్వరం

- ప్రాజెక్టులపై సమగ్ర విచారణ జరగాలి
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్

హైదరాబాద్, 'కాళేశ్వరం ప్రాజెక్ట తెలంగాణ అభివృద్ధిని చావు దెబ్బతీసిందని వక్తలు అన్నారు. సివిల్ కోర్టుకు ఉన్న అధికారాలు జుడీషియల్ కమిషన్‌కు ఉన్నాయి. మొత్తం ప్రాజెక్టుపై సమగ్ర న్యాయవిచారణ జరిపించాలి. తప్పుల తడక డిజైన్లకు ఎలా అనుమతిచ్చారు. ఇరిగేషన్ అంటేనే మాఫియాగా మారింది' అని పలువురు వక్తలు ఆరోపించారు. 'జుడీషియల్ కమిషన్‌లను బెదిరించే కేసీఆర్

-మిగతా 2 లో



## బిజెపిలో అధ్యక్షపదవిపై పోటాపోటీ

-రాజాసింగ్ వీడియోతో పార్టీలో కలకలం
-అదిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉంటామన్న రఘునందన్

హైదరాబాద్,
బీజేపీ రాష్ట్ర కొత్త అధ్యక్షుడి నియామకంపై బిజెపిలో కలకలం రేగుతోంది. ఓ వైపు ఢిల్లీలో కొందరు పైరవీలు చేస్తుండగా, తాజాగా గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ వీడియో కలకలం రేపింది. ఈ క్రమంలో అధిష్టానం తీసుకునే నిర్ణయానికి

-మిగతా 2 లో

# బిజెపి కాంగ్రెస్ తోడు దొంగలు





- తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతీస్తున్న ప్రభుత్వం
- బొగ్గు గనుల వేలంలో పాల్గొనడమే నిదర్శనం

ప్రజా స్వేచ్ఛ--హైదరాబాద్,

కాంగ్రెస్, బిజెపిలు తోడుదొంగలని, సీఎం రేవంత్ రెడ్డిపై, ఆయన చెబుతున్న అబద్దాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ముఖ్యమంత్రి గద్దెపై రేవంత్ ఎక్కిన తర్వాత కాంగ్రెస్, బీజేపీ కలిసి తెలంగాణ ప్రయోజనాలను తాకట్టుపెడుతున్న తీరు ప్రతి ఒక్క తెలంగాణ పౌరుడు గమనిస్తున్నారని చెప్పారు. రేవంత్, ఆయన ప్రభుత్వం చేస్తున్న అబద్దాల ప్రచారం చూసి జోసెఫ్ గోబెల్స్ కూడా తన సమాధిలోనే తలదించుకుంటున్నారని ఎద్దేవా

-మిగతా 2 లో

## 24 గంటల్లోనే కేసు ఛేదించిన పోలీసులు

- మేడ్చల్ జ్యువెలరీ షాప్ దోపిడి కేసు
- సిసి కెమెరాల ఆధారంగా దొంగల గుర్తింపు



ప్రజా స్వేచ్ఛ--మేడ్చల్,
మేడ్చల్‌లో జ్యువెలరీ షాప్ దోపిడీ కేసును పోలీసులు చేధించారు. 24 గంటల్లోనే నిందితులను మేడ్చల్ పోలీసులు పట్టుకున్నారు.

-మిగతా 2 లో



## కేంద్రం పన్నుల వాటా సవరించాలి

- కేంద్ర ప్రాయోజిత పథకాలపై పున:సమీక్షించాలి
- సర్ చార్జీలు, సెస్ లపై 10 శాతం మించి ఉండొద్దు
- వెనుబడిన జిల్లాలకు నిధుల కేటాయింపు పెంచాలి
- ఫర్టిలైజర్స్ పై జీఎస్టీ 18 నుంచి 5 శాతానికి తగ్గించాలి
- నిర్మలా సీతారమన్‌తో సమావేశంలో భట్టి విక్రమార్క ప్రతిపాదనలు

ప్రజా స్వేచ్ఛ--న్యూఢిల్లీ,
విభజన చట్టంలో కేంద్రం నుంచి విడుదల కావాల్సిన రూ. 2200 కోట్లు ఇంకా విడుదల కాలేదని ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. .జీఎస్టీ సమావేశంలో పాల్గొన్న భట్టి రాష్ట్రాలకు పన్ను

-మిగతా 2 లో



## అమల్లోకి వచ్చిన ప్రివెన్షన్ యాక్ట్

- పేపర్ లీకేజీలకు ఇక కఠిన చర్యలు
- పేపర్ లీక్ చేస్తే 5నుంచి పదేళ్ల జైలు
- కోటి వరకు జరిమానా విధింపు

న్యూఢిల్లీ, దేశంలో వరుస పేపర్ లీకులతో సతమవుతున్న కేంద్రం ప్రభుత్వం యాక్షన్ ప్లాన్ మొదలుపెట్టింది. పేపరు లీకేజీలకు కారణమైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకునేందుకుగాను యుద్ధప్రాతిపదికన 'ది పబ్లిక్ ఎగ్జామినేషన్స్(ప్రివెన్షన్ ఆఫ్ అన్ ఫెయిర్ మీన్స్)యాక్ట్-2024ను అమల్లోకి తీసుకొచ్చింది. ఇది జూన్ 21 నుంచి అమల్లోకి వచ్చినట్లు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందుకు

-మిగతా 2 లో

# హెల్త్ టూరిజం హబ్‌గా తెలంగాణ

(మొదటి తరువాయి)

శంషాబాద్ ఎయిర్ పోర్టుకు పక్కన భూమి తీసుకుని మెడికల్ హబ్‌గా పెద్ద ఆస్పత్రులు కట్టిస్తామని తెలిపారు. హైదరాబాద్ కు వస్తే జబ్బు నయమౌతుందనేలా చేస్తామని అన్నారు. అభివృద్ధి సంక్షేమంలో తెలుగు రాష్ట్రాలు పోటి పడుతాయని తెలిపారు. 24వ వార్షికోత్సవానికి బాలకృష్ణ ఆహ్వానించారని 30 వ వార్షికోత్సవానికి కూడా తానే వస్తానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బసవతారకం ఆసుపత్రి లక్షలాది మందికి సేవలందిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. నిస్వార్థంగా పేదలకు సేవలందించేందుకు ఆసుపత్రిని నిర్మించారని చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబుతో అభివృద్ధిలో పోటీపడే అవకాశం నాకు వచ్చింది. ఆయన 18 గంటలు పనిచేసి.. నేను 12 గంటలు పని చేస్తే సరిపోదు. తెలంగాణ రాష్ట్ర నేతలు, అధికారులు కూడా 18 గంటలు పని చేయాల్సిందే. అభివృద్ధిలో తెలుగు రాష్ట్రాలు పోటీ పడాలి.. ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలి. హెల్త్ టూరిజం హబ్ ఏర్పాటు చేయాలని చూస్తున్నాం అని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి తెలిపారు. అన్ని రకాల వైద్యసేవలు అందించేందుకు హెల్త్ టూరిజం హబ్ ఉంటుందన్నారు. అందులో బసవతారకం ఆసుపత్రికి తప్పకుండా స్థానం ఉంటుంది. వెయ్యి ఎకరాల్లో హెల్త్ టూరిజం హబ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రపంచంలోని ఎవరైనా హైదరాబాద్‌కు వస్తే అన్ని రకాల వైద్య సేవలు అందిస్తామని చెప్పారు. ఎన్టీఆర్ ఆలోచనలో ఏర్పాటైన ఈ ఆసుపత్రి 24 ఏళ్లుగా కోట్లాది మందికి సేవ చేయడం ఆనందదాయకమని రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించేందుకు చంద్రబాబు నాయుడు ఆసుపత్రిని పూర్తి చేసి పేదలకు సేవలు అందించడం అభినందనీయమన్నారు. నిరుపేదలకు వైద్యసేవలు అందించాలన్న ఎన్టీఆర్ ఆశయాలను అమలు చేయడం చూసి స్వర్గం నుంచి మనల్ని ఆశీర్వదిస్తానన్నారు. నిరుపేదలకు క్యాన్సర్ వ్యాధిని నయం చేసేందుకు వైద్యరంగంలో విశేష కృషి చేసిన ఎన్టీఆర్ బసవతారం ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆసుపత్రికి సంబంధించి ఎలాంటి సహకారం అందించాలన్నా మా ప్రభుత్వం అండగా ఉంటుందని ఆసుపత్రి ఛైర్మన్ బాలకృష్ణ హామీ ఇచ్చారు. అభివృద్ధి, సంక్షేమంలో చంద్రబాబు నాయుడుతో పోటీపడే అవకాశం వచ్చిందన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో తెలుగు రాష్ట్రాలు ప్రపంచానికే ఆదర్శంగా నిలవాలన్నారు. ఎన్టీఆర్‌కు రాజకీయాలు, సంక్షేమం వారసత్వంగా వచ్చాయి. రెండు కిలోల బియ్యంతో బసవతారకం ఆస్పత్రిని నిర్మించి పేదలకు అండగా నిలిచారని ఎన్టీఆర్ అన్నారు. ఎన్టీఆర్ మొదటి తరం అయితే, రెండో తరం చంద్రబాబు, బాలకృష్ణ అని, మూడో తరం లోకేష్, భరత్ అని ంవంత్ రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ మూడో తరం కూడా దీన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తు న్నట్లు తెలిపారు. నందమూరి తారక రామారావు భార్య, బాలకృష్ణ తల్లి బసవతారకం క్యాన్సర్‌తో మరణించారు. ఆ సమయంలో క్యాన్సర్ చికిత్స అందుబాటులో లేదు. దీంతో కేన్సర్ బారిన పడిన పేదలు వైద్యం చేయించుకోలేకపోతున్నారు. అందుకే పేదలకు వైద్య సహాయం అందించేందుకు ఎన్టీఆర్ ఈ బసవతారకం ఆసుపత్రిని ప్రారంభించారు. డొనేషన్‌తో నడిచే ఈ ఆసుపత్రిలో పేదలకు అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందుతుంది.

# బిజెపి కాంగ్రెస్ తోడు దొంగలు

(మొదటి తరువాయి)

చేశారు. 60 ఏండ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకొని పోరాటం చేసి తెలంగాణ సాధించుకున్న పార్టీ తమదన్నారు. మరోవైపు తెలంగాణ ప్రజల ఆకాంక్షలను వినకుండా వాటిని క్రూరంగా అణిచి, వేల మందిని చంపిన పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, తమ ప్రభుత్వం తెలంగాణలోని బొగ్గు గనుల అమ్మకాన్ని ఎల్లప్పుడూ వ్యతిరేకించిందన్నారు. అందుకే ప్రభుత్వం ఏ రోజూ వేలంలో పాల్గొనలేదని చెప్పారు. కానీ నేడు కాంగ్రెస్ పార్టీ నిస్సిగ్గుగా వేలంలో పాల్గొని తెలంగాణ ప్రయోజనాలను దెబ్బ కొడుతుందని తెలిపారు. గతంలో కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ పోకడలతో తెలంగాణ బొగ్గు గనులను వేలం వేసిందని, కానీ బీఆర్ఎస్ వ్యతిరేకించడంతో ఇప్పటిదాకా అక్కడ నుంచి ఒక ట్టటెడు బొగ్గు కూడా ఆ కంపెనీలు ఎత్తలేదని తెలిపారు. వేలంలో గనులను దక్కించుకున్న రెండు కంపెనీలు కేవలం బీఆర్ఎస్ పార్టీ సింగరేణి ప్రయోజనాల కోసం నిలబడడంతోనే మైనింగ్ ప్రారంభించలేదన్నారు. కేంద్రంలోని బీజేపీ.. గనులను కేటాయించినా, కేవలం రాష్ట్ర ప్రభుత్వ కఠిన వైఖరి, నిబద్ధత వల్లనే ఆ కంపెనీలు సింగరేణి బొగ్గును తవ్వలేకపోయాయని చెప్పారు. ఆ పూర్తి క్రెడిట్ బీఆర్ఎస్‌కు దక్కుతుందన్నారు. కానీ రేవంత్ పేర్కొన్న ఆ రెండు కంపెనీలు మహారాష్ట్రలో కాంగ్రెస్, శివసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు టాక్లి, జెన, బెల్లోర గనులను దక్కించుకున్న విషయం మర్చిపోవద్దని హితవు పలికారు. తెలంగాణ ప్రజల హక్కులను, ఆస్తులను, వనరులను తాకట్టు పెట్టడంలో కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు తోడుదొంగల్లా వ్యవహరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే నదీ జలాల వాటాను వదులుకున్న కాంగ్రెస్ తీరును రాష్ట్ర ప్రజలు తెలుసుకున్నారని చెప్పారు. తాజాగా బీజేపీకి అందిస్తున్న సహకారంతో సింగరేణి సంస్థను ప్రైవేటుపరం చేయాలన్న కుట్ర అందరికీ తెలిసిపోయిందని వెల్లడించారు. గనుల వేలంలో పాల్గొన్న మిమ్మల్ని, మీ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని తెలంగాణ చరిత్ర క్షమించదని ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణ రాష్ట్రానికి మీరు, మీ జాతీయ పార్టీలు చేస్తున్న ద్రోహానికి ప్రజలు సరైన సమయంలో ప్రజలు బలమైన గుణపాఠం చెప్తారని కేటీఆర్ అన్నారు.ం

# బిజెపిలో అధ్యక్షపదవిపై పోటాపోటీ

(మొదటి తరువాయి)

కట్టుబడి ఉంటామని మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్పందించారు. 'పార్టీ అధిష్ఠానం ఆదేశాలను తప్పకుండా పాటిస్తాను. కండువా కప్పుకున్న రోజు నుంచే నేను పార్టీ కార్యకర్తను. కొత్తగా వచ్చిన నేతలకు పదవి రాదు అనేది ఏమి లేదు. హిమంత బిశ్వశర్మకు సీఎం పదవే వచ్చింది. క్రమశిక్షణ గల కార్యకర్తగా పనిచేస్తాను. ప్రజాస్వామ్యంలో ఎవరైనా అభిప్రాయాలు చెప్పవచ్చని అన్నారు ఈ క్రమంలోనే రాజాసింగ్ తన అభిప్రాయం చెప్పారు' అని అన్నారు.తెలంగాణ రాజకీయాలపైనా ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో గొర్రెల స్కాం, ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్ట్ అయిన అధికారులు అంతా కేసీఆర్ పేరే చెబుతున్నారని అన్నారు. అన్ని వేళ్లు కేసీఆర్‌వైపే చూపిస్తున్నాయని చెప్పారు. త్వరలోనే కేసీఆర్ ఇంటికి ఈడీ రాక తప్పదని అన్నారు. ఇదిలావుంటే రాష్ట్ర బీజేపీలో గ్రూపుల లొల్లి కొనసాగుతోంది. రాష్ట్ర అధ్యక్ష పదవికోసం పలువురు లీడర్లు తమ వంతు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఢిల్లీ వెళ్లి అగ్రనేతలను కలిసి ఆశీస్సులు పొందుతున్నారు. మరికొందరు ఆర్ఎస్ఎస్ ద్వారా ప్రయత్నాలను ప్రారంభించారు. ఈ తరుణంలో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన కామెంట్లు సంచలనం రేకెత్తించాయి. ఆయన విడుదల చేసిన వీడియో హాట్ టాపిక్ గా మారింది. పరోక్షంగా ఎవరికి రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వొద్దో ఈ వీడియోలో చెప్పేశారు. గత కాలంగా బీజేపీ స్టేట్ చీఫ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో రాజాసింగ్ కు గ్యాప్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. గతంలో బండి సంజయ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నప్పుడు రెగ్యులర్ గా నాంపల్లి ఆఫీసుకు వచ్చి ప్రెస్ మీట్లు పెట్టిన రాజాసింగ్ ఇప్పుడు ఆఫీసు రావడం లేదు. గోషామహల్ ఎమ్మెల్యేగా గెలిచిన రాజాసింగ్ కు పార్టీ ఫ్లోర్ లీడర్ పదవిని ఇస్తారనే చర్చకూడా సాగింది. అయితే రకరకాల కారణాలతో కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరిన ఏలేటి మహేశ్వర్ రెడ్డికి ఫ్లోర్ లీడర్ పోస్టు అప్పగించారు. దీంతో ఆయన అలకబూనారని తెలుస్తోంది. తర్వాత పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. హైదరాబాద్ ఎంపీగా అభ్యర్థిగా కొంపెల్ల మాధవీలతను ప్రకటించిన నేపథ్యంలో రాజాసింగ్ చేసిన కామెంట్లు కలకలం రేపాయి. ఇటీవల హైదరాబాద్ లో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ల సన్మానం కోసం నిర్వహించిన 'సెల్యూట్ తెలంగాణ' సభకు కూడా రాజాసింగ్ హాజరు కాలేదు. మరుసటి రోజు (నిన్న) ఆయన ఓ వీడియో విడుదల చేశారు. ఇందులో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి ఎంపిక ఎలా ఉండాలో చెప్పారు. ఈ వీడియో సందేశం చూసిన వారికి ఎవరిని నియమించవద్దో డైరెక్టుగానే చెప్పినట్టు అర్థమవుతోంది. ఈ వ్యాఖ్యల వెనుక ఉన్నదెవరు? ఎవరు పరోక్షంగా రాజాసింగ్ తో చెప్పించారనేది చర్చనీయాంశంగా మారింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షపదవి రేసులో ఐదుగురు నేతలున్నారు. ఎవరిక వారుగా తమ వంతు ప్రయత్నాలు చేసుకుంటున్నారని తెలుస్తోంది.

# కేంద్రం పన్నుల వాటా సవరించాలి

(మొదటి తరువాయి)

వెసులుబాటు ఇవ్వాలని కోరామన్నారు. మూలధనం వ్యయాన్ని పెంచి పథకాలు కొనసాగించాలన్నారు. ఆదాయ పంపిణీలో అసమానతలు పెరిగిపోతున్నాయన్నారు. కేంద్ర పన్నులతో రాష్ట్రాల ఆదాయం తగ్గిందని చెప్పారు. కొన్ని కేంద్ర ప్రాయోజిత పథకాలపై పున:సమీక్షించాలని కోరారు. సర్ చార్జీలు, సెస్ లపై 10 శాతం మించి ఉండొద్దన్నారు. స్కిల్ డెవల్ పమెంట్ సెటర్లను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరామని మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. వెనుబడిన జిల్లాలకు నిధుల కేటాయింపు పెంచాలన్నారు. తెలంగాణకు మరిన్ని నవోదయ పాఠశాలలు పెంచాలన్నారు. మూసీ డెవలప్ మెంట్ ప్రాజెక్టుకు కేంద్ర సహకారం కోరామన్నారు. ఫర్టిలైజర్స్ పై జీఎస్టీ 18 నుంచి 5 శాతానికి తగ్గించాలని కోరినట్లు చెప్పారు. రాష్ట్ర సమస్యలపై మరోసారి నిర్మలాసీతారామన్ ను కలుస్తామని వెల్లడించారు. . హైదరాబాద్ గ్లోబల్ సిటీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బొగ్గు వేలంపై బీఆర్ఎస్ నేతలు మొసలి కన్నీరు కారుస్తున్నారని .. వారి వల్లే బొగ్గు వేలం చట్టం వచ్చిందని చెప్పారు. బొగ్గు వేలం ఆపితే ఇల్లందు, సత్తుపల్లి గనులు ఎందుకు పోయాయని ప్రశ్నించారు. సింగరేణికి నష్టం జరిగేలా తమ సొంత వారికీ గనులు వచ్చేలా బీఆర్ఎస్ అధిష్ఠానం వ్యవహరించిందని ధ్వజమెత్తారు. అంతర్గత వనరులు సమీకరించుకుని తాము రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన ప్రీ బి÷-జడెట్,జీఎస్టీ కౌన్సిల్ సమావేశం శనివారం ఢిల్లీలో జరిగింది. ఈ సమావేశం భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ... కేంద్ర ప్రాయోజిత పథకాల్లో కొంత వెసులుబాటు కల్పించాలని కోరారు. ఆయా రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా నిధులు ఉపయోగించుకునే అవకాశం ఇవ్వాలన్నారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుకు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. సమాజంలో అసమానతలు తగ్గించేందుకు సమ్మిళిత అభివృద్ధి చేయాలని కోరారు. సెస్, సర్ ఛార్జ్ పన్నులు పది శాతం మించకుండా చేయాలన్నారు. రాష్ట్రాల నికర రుణపరిమితి సీలింగ్ ముందుగానే చెపితే దానికి అనుగుణంగా బ్జడెట్ పెట్టుకుంటామని స్పష్టం చేశారు. జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయింపులు ఉండాలని కోరారు. కేంద్ర ప్రాయోజిత పథకాల కింద గత ఏడాది తెలంగాణకు 1.4 శాతమే నిధులు

# సింగరేణికి అండగా ఉంటా

(మొదటి తరువాయి)

మభ్యపెట్టారు. వైద్య సదుపాయం, కాంట్రాక్ట్ కార్మికుల రెగ్యులరైజ్, కోల్ ఇండియా కార్మికుల తరహా జీతాలు వంటి హామీలన్నీ తుంగలో తొక్కారు. తెలంగాణ బిడ్డగా సింగరేణి ప్రయోజనాలే నాకు ముఖ్యం. వేర్వేరు రాష్ట్రాల్లో ఏ ప్రభుత్వం ఉన్నా సరే సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని అన్నారు. రానున్న రోజుల్లో మనం కూడా ఆత్మనిర్భర్‌ను స్ఫూర్తిగా తీసుకొని సొంత కాళ్లపై నిలబడాలి. దేశంలో బొగ్గు ఉత్పత్తి మరింత పెరగాల్సి ఉంది. ఆ దిశగా నరేంద్రమోదీ ప్రభుత్వం పనిచేస్తోంది. అభివృద్ధికి అడ్డుపడొద్దని ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేస్తున్నా. త్వరలోనే సింగరేణికి సంబంధించిన అన్ని అంశాలపై సమీక్ష నిర్వహిస్తా. కోల్ ఇండియా కూడా వేలంలో పాల్గొంటోంది. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం చట్టం చేశాం. రాష్ట్రంలోని బొగ్గు గనులకు వేలం వేసుకోవాలని కేంద్రం ఎన్నోసార్లు చెప్పినప్పటికీ పట్టించుకోలేదు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రూ.2వేల కోట్ల ఆదాయం కోల్పోయాం. చట్టంతో మాకేం సంబంధం అని ఇవాళ భారాస నేతలు మాట్లాడుతున్నారు. చట్టం చేసిన సమయంలో వారు సభలోనే ఉన్నారు. దానికి మద్దతు ప్రకటించారు. సింగరేణి విషయంలో ప్రశ్నిస్తున్న నేతలు మైన్స్ వేలంలో ఎందుకు పాల్గొనలేదో సమాధానం చెప్పాలి. ఐరన్ వోర్, సున్నపురాయి గనులకు వేలం వేయకుండా నిర్లక్ష్యం చేశారు. ఓడిపోయామనే బాధలో కేటీఆర్ ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. ఆయన వ్యాఖ్యలపై జాలి చూపించాలి' అని కిషన్‌రెడ్డి అన్నారు.

# తెలంగాణ అభివృద్ధిని దెబ్బతీసిన కాళేశ్వరం

(మొదటి తరువాయి)

భూస్వామ్య రాచరిక విధానాలను ఖండించండి, మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరిపించండి' అంటూ తెలంగాణ జలసాధన సమితి, తెలంగాణ రైతుసంక్షేమ సమితిల ఆధ్వర్యంలో శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ లో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది.సమితి అధ్యక్షుడు నైనాల గోవర్ధన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏపీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం వేసిన జుడీషియల్ కమిషన్ విచారణ ప్రభుత్వం రిఫరెన్స్ చేసిన విషయాల వరకు మాత్రమే పరిమితం అవుతుందని అన్నారు. జుడీషియల్ కమిషన్ అంటే సివిల్ కోర్టుకు ఉన్న అధికారాలు ఉంటాయని అన్నారు. న్యాయనిపుణుల సలహా తీసుకుని ఒక క్రిమినల్ ఫిర్యాదును తయారు చేసి సీఎంకు, డీజీపీకి, ఏసీబీకి పంపిద్దామని అన్నారు. కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి మాట్లాడుతూ గడిచిన పదేళ్లలో ఎన్డీఏ, టీఆర్ఎ?స, బీఆర్ఎస్ ప్రభుత్వాలు అనేక విషయాల్లో ఎవరినీ సంప్రదించకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్నాయని ఆరోపించారు.

# అమల్లోకి వచ్చిన ప్రివెన్షన్ యాక్ట్

(మొదటి తరువాయి)

సంబంధించి న్యాయశాఖ నిబంధనలు రూపొందిస్తోందని, త్వరలో నోటిఫై చేస్తామని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన ఆ వ్యాఖ్యలు చేసిన 24 గంటల్లోపే కేంద్ర సిబ్బంది, వ్యవహారాలశాఖ ఈ చట్టాన్ని అమల్లోకి తెస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. దీని ప్రకారం ఎవరైనా చట్టవిరుద్ధంగా పరీక్ష పేపర్లను అందుకున్నా, ప్రశ్నలు, జవాబులను లీక్ చేసినా, పరీక్ష రాసే వారికి అనుచితంగా సాయం చేసినా, కంప్యూటర్ నెట్‌వర్క్‌ను ట్యాంపరింగ్ చేసినా, నకిలీ పరీక్షలు నిర్వహించినా, నకిలీ ప్రవేశపరీక్ష కార్డులు జారీ చేసినా నేరంగా పరిగణిస్తారు. పేపరు లీక్ చేసేవాళ్లకు 5 నుంచి 10 సంవత్సరాల వరకు జైలుశిక్షతోపాటు రూ.కోటి వరకు జరిమానా విధించే వెసుబాటు ఉంది. ఇందులో భాగస్వాములు వ్యవస్థీకృత నేరానికి పాల్పడినట్లు రుజువైతే.. వారి ఆస్తులనూ జప్తు చేస్తారు. పరీక్ష నిర్వహణకు అయిన ఖర్చునూ వారినుంచే వసూలు చేస్తారు. ఈ కొత్త చట్టం ప్రకారం పేపర్ లీకేజీకి పాల్పడినా, మాల్ ప్రాక్టీస్ చేసినా, నకిలీ వెబ్‌సైట్లు తెరిచినా గరిష్ఠంగా పదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.కోటి వరకు జరిమానా విధించే అవకాశం ఉంటుంది. యూపీఎస్సీ, ఎస్ఎస్సీ, ఆర్ఆర్‌బీ, ఐబీపీఎస్, ఎన్‌డీఏ తదితర పోటీ పరీక్షలతో పాటు నీట్, జేఈఈ, సీయూఈటీ వంటి ఎంట్రన్స్ టెస్టులకు సైతం చట్టం వర్తించనుంది. పేపర్ లీక్ కేసుల్లో దోషులుగా తేలే వారికి కనీసం మూడు నుంచి ఐదేళ్ల జైలు శిక్ష పడుతుంది. అయితే పేపర్ లీక్ వ్యవహారాల్లో వ్యవస్థీకృత నేరాలకు పాల్పడిన వారికి ఐదు నుంచి పదేళ్ల జైలుశిక్ష విధించాలని బిల్లులో పెట్టారు. విద్యార్థులు, ఉద్యోగార్థుల భవిష్యత్‌తో ఆడుకోవడమే కాబట్టి.. ఇలాంటి నేరాలు చేసే వారికి భవిష్యత్ లేకుండా చేసేలా శిక్షలు ఉంటాయి.

# 24 గంటల్లోనే కేసు ఛేదించిన పోలీసులు

(మొదటి తరువాయి)

జూన్ 20న జగదాంబ జ్యువెలరీ షాప్ లో మాస్క్, బుర్ఖా ధరించి యజమానిని కత్తితో పొడిచి బంగారు ఆభరణాలు దోచుకునే ప్రయత్నం చేసిన సంగతి తెలిసిందే.. షాపు యజమాని ఫిర్యాదుతో సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను పట్టుకున్నారు పోలీసులు. ఈ కేసులో ముగ్గురి భాగస్వామ్యం ఉందని మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి అన్నారు. ఈ కేసులో నిందితులు హైదరాబాద్ కు సంబంధించిన వారే. ఈ కేసులో ప్రధాన నిందితులు నజీమ్ అజీజ్ కొటాడియా.. షేక్ సోహెల్.. నిందితులు రాబరికోసం చోరీ చేసిన బైక్‌ను వినియోగించారు. నిందితులు దీన్ని ఓయూ పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీ చేశారు. చోరీ చేయడానికి ముందు నిందితులు మూడుసార్లు రెక్కీ నిర్వహించారు. సుమారు పదిచోట్ల రెక్కీ నిర్వహించి మేడ్చల్లో దోపిడీకి యత్నించారు. నిందితులను పట్టుకోవడం కోసం సుమారు 200 సీసీ కెమెరాలు జల్లెడ పట్టాము. బైక్ నెంబర్ ఆధారంగా దర్యాప్తు చేపట్టినప్పుడు చోరీ చేసిన బైక్ గా గుర్తించాము. ఇటీవల చాధర్ ఘాట్ లో జరిగిన చోరీ నిందితుడు కోటడియా పాత్ర ఉంది.

# బీసీ విద్యార్థులకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలి

### -సిద్ధం రాజు పట్టణ బీసీ సంఘం అధ్యక్షుడు



ప్రజా స్వేచ్ఛ-/మిర్యాలగూడ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలలో చదివే బీసీ విద్యార్థులకు 50% ఫీజు రాయితీ కల్పించాలి స్థానిక బీసీ కార్యాలయంలో మాట్లాడుతున్న పట్టణ అధ్యక్షుడు సిద్ధం రాజు తెలంగాణ రాష్ట్రంలో పుట్టగొడుగుల పుట్టుకొచ్చిన ప్రైవేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా లక్షల రూపాయలు దోచుకుంటూ విద్యార్థుల తల్లిదండ్రులకు తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నారని ఆరోపించారు %ాఖ+% విద్యార్థులకే కొన్ని ప్రైవేట్ పాఠశాలల్లో 40,000 వరకు వసూలు చేస్తున్నారు విద్యాశాఖ అధికారులు మాత్రం ప్రైవేటు పాఠశాల యాజమాన్యంలో పక్షాన వత్తాసు పలకడం విద్యార్థుల తల్లిదండ్రులకు శాపంగా మారిందని ఆరోపించారు ప్రభుత్వం పేద విద్యార్థుల పక్షాన ఆలోచన ప్రతి ప్రైవేటు పాఠశాలలో చదివే బిసి విద్యార్థులకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించే విద్యార్థుల ప్రక్షాన ప్రభుత్వ సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు క్రమంలో బీసీ పట్టణ విద్యార్థి నాయకులు నక్క అశోక్,శేఖర్, రమేష్, వెంకటేష్, బంటు లోకేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు

# మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ అతిథి గృహం

### -ఉపయోగంలోకి తీసుకుని రావాలంటు కోరుతున్న మండల ప్రజలు



ప్రజా స్వేచ్ఛ- ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రామన్నపేట నియోజకవర్గంగా ఉన్నప్పుడు అప్పటి ఎమ్మెల్యే ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి కాలంలో నిర్మించినారు. ఈ ప్రభుత్వ అతిథి గృహన్ని కొన్ని సంవత్సలు ఉపయోగించుకొని ఆ తరువాత కాలంలో ప్రజాప్రతినిధులు అధికారులు పట్టించుకోకుండా ఉండటంతో నేడు ఆ అతిథి గృహం శిథిలావస్థకు చేరుకుంటున్నదీ.అతిథి గృహం చుట్టూ పిచ్చి మొక్కలతో నిండిపోయింది. గృహంలోను చుట్టూ ఉన్న ఖాళీ స్థలంలో ఊడ్చేవారు లేకుండా పోయింది. పిచ్చిమొక్కలు, కంప చెట్లు మొలచి లోనికి ప్రవేశం లేకుండా పోయింది.అతిథి గృహంలోని పర్నీచర్ వాడుకలో లేకుండా పోయి దుమ్ము దులీతో నిండిపోయి వస్తువులు పాడవుతున్నాయి. ఇప్పటివరకు ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించిన దాఖలాలు లేవు. ఇపుడైన స్పందించి ప్రభుత్వ అతిథి గృహన్ని ఉపయోగంలోకి తీసుకురావలని ప్రజలు ప్రజాప్రతినిధులను, అధికారులను కోరుతున్నారు.

# సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



ప్రజా స్వేచ్ఛ-/మిర్యాలగూడ ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ నందు సీఎం రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ ప్రకటించిన సందర్భంగా చిత్రపటానికి కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి మాట్లాడుతూ రైతులకు ఏకకాలంలో 2 లక్షల రూపాయలు రుణమాఫీని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులందరికీ 31 వేల కోట్ల రూపాయలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రకటించడం అర్శించదగ్గ విషయం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో భాగంగా మాట తప్పకుండా అమలు చేస్తా ఉంది రాబోయే రోజుల్లో బడుగు బలహీన వర్గాలకు రైతులకు మేలు చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల ప్రభుత్వానికి రైతు శ్రేయస్సు కోరే పార్టీ కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో రైతులందరూ బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు , మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సలీం ఎన్ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఆరిఫ్ ,మండల పార్టీ అధ్యక్షులు కాకునూరి బసవయ్య గౌడ్, సీనియర్ నాయకులు ఆవుల బక్క రెడ్డి , పోలగానే వెంకటేష్ గౌడ్, జేట్టి వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఇమ్రాన్ , ఐఎన్టీయూసీ అధ్యక్షులు చాంద్ పాషా, పోలిశెట్టి అజయ్ , పానుగోతు మల్సూర్,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ సిద్ధాంత కర్త, జాతిపిత, పోరాట యోధుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్

ప్రజా స్వేచ్ఛ-ఎల్బీనగర్

ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ (జయంతి 6 ఆగష్టు 1934 – వర్ధంతి 21 జూన్ 2011), సార్ భారతీయ విద్యావేత్త, ఉపాధ్యాయుడు, వైస్ చాన్సలర్, తెలంగాణ సిద్ధాంత కర్త, జాతిపిత, పోరాట యోధుడు, సామాజిక కార్యకర్త. 1952 నుండి ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడాడు.నీళ్ళు, నిధులు, నియామకాలు, వనరులు, అసమాన పంపిణీ, తెలంగాణ భాష – సంస్కృతి – చరిత్ర పై దాడి ప్రత్యేక తెలంగాణా ఉద్యమానికి మూలకారణమని ఎందరినో మేల్కొలిపి భావజాల వ్యాప్తి చేశాడు. పెళ్లి తెలంగాణ ఉద్యమానికి అడ్డు అని పెళ్లి కూడా చేసుకోకుండా నిరంతరం విద్యార్థుల నుండి ఉపాధ్యాయుల నుండి రాజకీయ నాయకుల వరకు భావజాల వ్యాప్తి, ఉద్యమాలు, రాజకీయ ప్రక్రియలు ఎన్నో చేసిన మహనీయుడు సార్... నేను కూడా 1996 లో ఠాగూర్ ఆడిటోరియం నుండి సర్ తో ఉద్యమం లో కలిసి నడిచాను. కాని తెలంగాణ చూడక ముందే సర్ నేటి రోజు 2011 లో అమరులు అయ్యారు... జోహార్ సార్.... సర్ శిష్యులు, తెలంగాణ జంగ్ సైరన్, Racharla Venkanna





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైట్ జడ్జి

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు



ప్రజా స్వేచ్ఛ- ఆలేరు ఆర్సీ :

బొగ్గు గనుల కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా జి కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిని శనివారం రోజు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర నాయకులు ప్రధారి తుమ్మల మురళీధర్ రెడ్డి, ఆత్మకూరు(ఎం) మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి తదితరులు ఉన్నారు .

# ప్రమాదానికి గురైన మతిన్ ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



ప్రజా స్వేచ్ఛ- ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన మతిన్ ఇటివల ప్రమాదానికి గురైన విషయం తెలుసుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ శనివారం రోజు మతిన్ ని పరామర్శించారు.

# మాంటిస్సోరి పాఠశాలలో స్టేషనరీ పుస్తకాలు పట్టివేత

-పుస్తకాల పేరుతో విద్యా వ్యాపారం అరికట్టాలి
-విద్య హక్కు చట్టం అమలు చేయాలి
-వేముల నాగరాజు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు

తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని స్థానిక మాంటిస్సోరి ప్రైవేట్ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించగా పాఠశాలలో స్టేషనరీ పుస్తకాలు అమ్మకాలు జరుగుతుండడంతో వెంటనే ఎస్ఎఫ్ఐ నాయకులు ఆ పుస్తకాలు తీసుకొని ధర్నాకు దిగారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ విద్యా అనేది వ్యాపారంగా మలుచుకొని అంగట్లో సరుకుల్లా మాదిరిగా ఇష్టానుసారమైన ధరల ఫీజులతో పుస్తకాలు



అమ్ముతున్నారన్నారు. ఒకవైపు ప్రభుత్వం ఎక్కడ స్టేషనరీ పుస్తకాల అమ్మకాలు చేయొద్దని సర్కులర్ జారీ చేసినప్పటికీ ఏమాత్రం ప్రభుత్వ నియమాలు నిబంధనలు పాటించకుండా పుస్తకాలతో బ్యాగులతో పాటు వేలకు వేలు దోచుకుంటున్నారన్నారు పేద మధ్యతరగతి తల్లిదండ్రులను వారి పిల్లలకు పుస్తకాలు కొనుగోలు చేయాలంటే అనేక రకాల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు ఒకటవ తరగతి విద్యార్థి పాఠ్యపుస్తకాలకు 3700 రూపాయలు తీసుకుంటున్నారన్నారు ఇలాంటి వేలకు వేలు ఫీజులు కట్టాలంటే పేద మధ్యతరగతి తల్లిదండ్రులు ఇబ్బందులకు గురవుతున్నారు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే మండల విద్యాధికారి వచ్చి ఏదైతే ఈ స్టేషనరీ బుక్కులు ఉన్నాయో సీజ్ చేయాలని వారి డిమాండ్ చేశారు. వెంటనే మండల విద్యాధికారి స్పందించి వారి బృందంతో పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న గదిని సీజ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు మైసోల్ల నరేందర్ కార్యదర్శి సాయి వినయ్ చంద్రశేఖర్, పవన్ ఫర్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర అలివేలు మంగ పద్మావతిల కళ్యాణం మహోత్సవం

ప్రజా స్వేచ్ఛ- ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ వెంకటేశ్వర అలివేలు మంగ పద్మావతి స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం అంకురార్పణ హోమం ధ్వజారోహణం గరుడ ముద్ద కార్యక్రమాలు నిర్వహించి అనంతరం వేద పండితులచే స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా వాయిద్యాలతో జరిగింది.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి ప్రతి సంవత్సరం



వెంకటాపురం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర పద్మావతి అలివేలుమంగ సమేత కళ్యాణం ఘనంగా నిర్వహించుకుంటామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి సల్వాది మోహన్ బాబు గ్రామ పెద్దలు కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి సుదర్శన్ నాగయ్య కొత్త రామచంద్రం రవీందర్ అర్చకులు ఆలయ సిబ్బంది గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూర్ పెద్ద చెరువులో భూ బకాసురులు....

**-చెరువుకు హద్దులు లేని వైనం.... కబ్జాకు గురి....?**
**-తొర్రూరు పెద్ద చెరువు ను డిజిటల్ సర్వే చేయాలి.**
**-పెద్ద చెరువు మినీ ట్యాంక్ బండ్ పనులను ప్రారంభించాలి.**
**-చెరువు భూములు కాపాడాలి.**



ప్రజా స్వేచ్ఛ- న్యూస్ తొర్రూర్...

తొర్రూరు పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి నిజాం కాలం నాటి పెద్ద చెరువును కాపాడాలని ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి విభాగం (సి వై ఎస్ ఎస్), ఏఐఎఫ్డిఎస్ నాయకులు మాలోతు సురేష్ బాబు, అరుణ్ కుమార్ లు కోరారు. డివిజన్ కేంద్రంగా ఏర్పడినటువంటి తొర్రూరు ప్రాంతం దినదినంగా జనాభా పెరుగుతున్న కొద్ది చెరువు భూమి మీద కన్నేసి చెరువులో ఇండ్లను నిర్మించుకున్నారని, కొంతమంది నాయకులు మున్సిపాలిటీ పాలక వర్గంలో రెండో పెద్ద లీడర్, కొంతమంది దళారులు చెరువు భూములను అమ్ముకొని కొనుక్కున్న వారు ఇండ్లు నిర్మించుకున్నారని అన్నారు. తక్షణమే ఎమ్మెల్యే గారు స్పందించి చెరువు భూములను కాపాడాలని వారి డిమాండ్ చేశారు.తొర్రూరు పెద్ద చెరువును డిజిటల్ సర్వే చేయించి చెరువు భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని వారు కోరారు. తక్షణమే ఎన్నికల హామీలు ఇచ్చిన తురూరు పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్ గా మారుస్తానన్న మాటను నిలబెట్టుకోవాలని అందుకోసం ఎమ్మెల్యే పనులు ప్రారంభించాలని అన్నారు. దురద పెద్ద చెరువును సుందరీకరణ చేసే విద్యార్థులకు పిల్లలకు వృద్ధులకు ఉపయోగపడే విధంగా మార్చాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అఖీల్ ,బాలాజీ ,సందీప్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ పై అత్యాచార యత్నం, హత్యా యత్నం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



ప్రజా స్వేచ్ఛ-ఎల్బీనగర్

బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం రాష్ట్ర నాయకులు కుమ్మర్ల సంక్షేమ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ న్యాయమూర్తిశ్రీ తరిగొప్పుల మహేందర్ గారు మరియు బీ సీ కులాల ఉద్యమ పోరాట సంఘం రాష్ట్ర నాయకులు కోడూరి చంద్రయ్య గారు మాట్లాడుత కడం మండలంలోని పెద్ద బెల్లాల్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఉప్పర్ గూడంలో ఈనెల 20 న గౌడ కుల మహిళ పై అత్యాచార యత్నం, హత్యా యత్నం మరియు వారి బంధువుల పై హత్యా యత్నం జరిగిన సంఘట పై ఈరోజు ప్రజా సంఘాల నిజ నిర్ధారన కమిటీ గా వెల్లి భాదిత కుటుంబాలను పరామర్శించడం జరిగినట్లుగా తెలిసింది ఈ కార్యక్రమంలొ మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట ప్రధాన కార్యదర్శి అమరవేణి నరస గౌడ్ తదితరులు నిర్మల్ జిల్లా కడం మండలంలోని పెద్ద బెల్లాల్ గ్రామ పంచాయతీ లోని కాలనికి చెందిన మచ్చా చింటు, మచ్చ ప్రభాకర్, అరికెల ప్రభాకర్, సాగర్, మనోహర్, లతో పాటు మరికొందరు కలిసి చంటి పిల్ల తల్లి శ్రీమతి వెంగాల లావణ్య గౌడ్ అనే మహిళ అంగన్వాడీ స్కూల్ కు కోడి గుడ్ల కోసం వెళ్లుచుండగా పై వ్యక్తులు వెంబడించి మద్యం తాగుతూ గంజాయి సేవిస్తూ ఉన్న పై వ్యక్తులు మద్యం మత్తులో లావణ్య గౌడ్ ను వేధించి ఛీరేను లాగుతు బలవంతం చేయడంతో అటుగా వస్తున్నా ఆటో వద్దకు ఉరికి ఎక్కి అంగన్వాడీ కేంద్రానికి చేరుకొని టీచర్, ఆయాకు తెలియజేయడం జరిగింది ఐనా ఆ ఆరుగురు యువకులు మత్తులో ఉన్న ఈ వ్యక్తులు వెంబడించి టీచర్ సమక్షంలోనే చంటి పిల్ల తల్లి పై మళ్ళీ దాడి చేస్తు అక్కడికి వచ్చిన వారి బంధువులను కొట్టి తీవ్రంగా గాయపర్చి అత్యాచార యత్నం, హత్యా యత్నం చేయడానికి పాల్పడడంతో లావణ్య గౌడ్ ప్రాణభయంతో వెల్లి చెరువు తూములో దాక్కోవడం జరిగింది. దాదాపు 1 గంటకు పైగా దాడి చేసి కుటుంబసభ్యులను తీవ్రంగా గాయపర్చారు అక్కడికి పోలీస్ లు రావడంతో ప్రాణాలతో బయట పడటం జరిగింది. ఈ సంఘటనపై నిర్మల్ జిల్లా కలెక్టర్, నిర్మల్ జిల్లా గార్లు వెంటనే స్పందించి అత్యాచార యత్నం, హత్య యత్నం నేరం కింద కేసులు నమోదు చేసి నార్కోటేక్ టెస్టులు చేసి నిందితులను కఠినంగా శిక్షించి భవిష్యత్తులొ ఈలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఈ సంఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర మహిళ కమిషన్ కు పిర్యాదు చేయడం జరుగుతుందని అన్నారు. నేడు ఈ గ్రామానికి కార్యక్రమం వివిధ కుల సంఘాల నాయకులు కొండా మురళి గౌడ్, బొంగోని శేఖర్ గౌడ్, జాగిరి శ్రీనివాస్ గౌడ్, పోడేటి మల్లేశం, కైరం సత్య గౌడ్, రాజేష్, రమేష్ లతో పాటు గ్రామ మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

## బీసీలను విస్మరించినందుకు బిజెపికి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో పట్టిన దుస్తితి బీ జె పీ అర్థం చేసుకోవాలి

ప్రజా స్వేచ్ఛ-ఎల్బీనగర్

బీ సీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణా రాష్ట్ర నాయకుడు కుమ్మర్ల సంక్షేమ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ న్యాయమూర్తి శ్రీ తరిగొప్పుల మహేందర్ గారు మాట్లాడుతూ. ఓ బి సి జనగణన చేస్తానని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ గారు ప్రకటించి తన కాంగ్రెస్ పార్టీ స్థానాలను పెంచుకోగలిగారనీ బిజెపి 10 సంవత్సరాలుగా కేంద్రములో పరిపాలన చేస్తున్నప్పటికీ ఓబీసీలను దేశం మొత్తంలో అణిచివేతకు గురిచేస్తూ రాజకీయ ఆర్థిక సాంఘిక రంగాల్లో అభివృద్ధి చెందకుండా తొక్కి వేస్తూ వస్తున్నందుకు ప్రతిఫలం మొన్నటి ఎన్నికలలో జరిగిన బీసీల ప్రతీకార ధోరణిని బిజెపి పార్టీ అనుభవిస్తున్నాదనీ మహేందర్ గారు అన్నారు బిజెపి అధినాయకత్వం ఖరాఖండిగా వ్యవహరిస్తూ చట్టసభల్లో ఓ బీసీలకు రిజర్వేషన్లు కల్పించకుండా వ్యవహరిస్తూ మహిళా బిల్లులోనూ మహిళ బీసీలకు అవకాశం ఇవ్వకుండా అగ్రవర్ణాల చేతిలో కీలుబొమ్మగా మారి 10 సంవత్సరాలు పరిపాలన చేసినందుకు ఈసారి ఎన్నికలలో బీసీల తిరుగుబాటుతో సరైన ప్రభుత్వాన్ని ఏర్పాటు లేకపోయిందనీ ఇప్పటికైనా బీసీల పట్ల కుల గణనపట్ల జాతీయ స్థాయిలో జన గణ పట్ల చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్ల గురించి మహిళా బిల్లులోను మహిళా ఓబీసీలకు అవకాశం కల్పించడం గురించి ప్రాధాన్యత ఇవ్వాల్సిందిగా కోరుతున్నామని మహేందర్ గారు అన్నారు వచ్చే మరికొన్ని నెలలలో అనేక రాష్ట్రాల్లో అసెంబ్లీలకు ఎన్నికలు జరగనున్నందున ఆ ఎన్నికల నాటికి మహిళా రిజర్వేషన్ బిల్లు మరియు ఈ ఓ బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించి దేశస్థాయిలో ఓ బీసీ కులాల వారి మెప్పు పొందాలని ఈ సందర్భంగా మహేందర్ గారు కోరినారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం కరీంనగర్ జోన్ కన్వీనర్ శ్రీ కె ఏ నరసింహులు గారు బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్ కడార్ల నరసయ్య గారు మంచిర్యాల జిల్లా బీసీ కేయుపిఎస్ కన్వీనర్ ఆడెపు లక్ష్మీనారాయణ గారు ఇప్ప చంద్రయ్య గారు తదితరులు పాల్గొన్నారు



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైట్ జడ్జి

## నిరుపేదల ప్రాణాలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

**-రూ.2లక్షల50వేల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి...**



ప్రజా స్వేచ్ఛ- ప్రతినిధి/రఘునాథపల్లి:

రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామానికి చెందిన కొయ్యడ రచన అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్యే దృషికి రావడంతో వారికీ ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా 2లక్షల 50వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు.ఆరోగ్య శ్రీ లో వర్తించని వ్యాధులకు,ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్సకు తగిన ఆర్థిక సాయం బాధితులకు అందిస్తోందని అన్నారు. ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి రాంబాబు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ కడియం కావ్యను కలిసిన

**-పద్మ శ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య...**



ప్రజా స్వేచ్ఛ- ప్రతినిధి/హన్మకొండ

వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య,మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరిని హన్మకొండ కనకదుర్గ కాలనీలోని వారి నివాసంలో పద్మ శ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య ,ఎమ్మెల్యే కడియం శ్రీహరి చిందు యక్షగాన కళాకారుడు పద్మ శ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య ను శాలువతో సత్కరించారు. ఎంపీ డా. కడియం కావ్య , ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ గడ్డం సమ్మయ్య కి పద్మశ్రీ అవార్డు రావడం జనగామ జిల్లాకే గర్వకారణమన్నారు.సమ్మయ్యకు అన్ని విధాల అండగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో జనగామ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గాడిపెల్లి ప్రేమలత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దోచుకుంటున్న ప్రైవేట్ విద్యా సంస్థలు

**-మధ్య తరగతికి కుటుంబాలకి దూరమైన ప్రైవేట్ విద్యా**
**-ప్రైవేటు విద్యాసంస్థల అధిక ఫీజుల మీద ప్రభుత్వం చర్య తీసుకోవాలి**
**-బీజేపీ జిల్లా నేత కుందూరు మహేందర్ రెడ్డి**

ప్రజా స్వేచ్ఛ- ప్రతినిధి/వర్ధన్నపేట



జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రైవేటు విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రులపై అధిక ఫీజులు మోపుతూ మధ్యతరగతి ప్రజలకు విద్యను దూరం చేస్తూ ఉన్నాయని బిజెపి జిల్లా నేత మహేందర్ రెడ్డి ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలపై విమర్శలు గుప్పించారు. కేజీ టు పీజీ ఉచిత విద్యా అని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఆ పథకాన్ని అమలు చేయకుండా విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్న ఇప్పటివరకు ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్ది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు తరలి వెళ్లే విధంగా ప్రయత్నాలు చేయకుండా ప్రచారానికి ప్రగాల్భాలకు మాత్రమే పోతూ ప్రైవేటు విద్యాసంస్థలపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా అధిక ఫీజులు మరియు బస్ చార్జీలు యూనిఫాం చార్జీలు పుస్తకాల కోసం అధిక రేట్లు వసూలు చేస్తూ అమ్ముతున్న ప్రైవేట్ పాఠశాలలపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా నామమాత్రపు పనులు చేసుకుంటూ పోతున్న అధికారులను ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకునే విధంగా ప్రోత్సహించకుండా స్థానిక ప్రజాప్రతినిధులు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యులతో కుమ్మక్కై వారి వద్ద కమిషన్లు తీసుకుంటూ పాఠశాల యాజమాన్యాల బాగోగుల కోసం చర్యలు తీసుకుంటున్నారు తప్ప మధ్యతరగతి కుటుంబాల పిల్లలు చదువుకునే విధంగా ప్రోత్సాకరమైన పథకాలు అందించకుండా తూతూ మంత్రంగా పుస్తకాలు యూనిఫాంలో అందిస్తున్నామంటూ ప్రచారం చేసుకుంటున్నా ప్రభుత్వం ఇప్పటికైనా ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకొని ప్రైవేటు పాఠశాలలో వసూలు చేస్తున్న అధిక ఫీజులపై మరియు వారి అక్రమంగా వసూలు చేస్తున్న ఇతర ఫీజులపై చర్యలు తీసుకొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ఆదర్శ శాతం పెంచే విధంగా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పించి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో అభ్యసించే విధంగా ప్రోత్సహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పెద్దలు ప్రతిపక్ష పెద్దలు పాఠశాల నడుపుకుంటూ అధిక ఫీజులు వస్తువులు చేస్తున్న వారిపై కూడా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రైవేటు విద్యా సంస్థలకు అనుకూలంగా పనిచేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అక్రమ ఇసుక దందా ఆగేదెన్నడు....?

-చలివాగు నుండి నిత్యం వేలాది ట్రాక్టర్ల అక్రమ ఇసుక తరలింపు...
-మామూళ్ల మత్తులో సంబంధిత అధికారులు....
-జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే స్పందించి అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలి...
- ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ....







ప్రజా స్వేచ్ఛ-ప్రతినిధి/భూపాలపల్లి

టేకుమట్ల మండలంలో ఇసుక దందా ముదుపువ్వులు అరుకాయలుగా విరజిల్లుతుందని,ఈ దందా ఆగేదెన్నడు అని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ అన్నారు.ఈ సందర్భంగా ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ప్రకృతి సిద్దంగా మండలంలో చలివాగు పరివాహక ప్రాంతం ఉందని, ఈ చలివాగు నుండి నిత్యం వేలాది ట్రాక్టర్ల ద్వారా ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రి,పగలు అని తేడా లేకుండా అక్రమంగా ఇసుక రవాణ కొనసాగుతుందన్నారు. ఇసుకను పట్టణాలకు ఇసుక తరలించి అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారని, ఈ గతంగమంతా సంబంధిత అధికారులకు తెలిసిన నిమ్మకు నీరెత్తినట్టు వివరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.చలివాగు నుండి ఇసుక తరలించడంతో నీటి నిలవలు తగ్గిపోయి తాగు, సాగు నీటికి చలివాగు పరివాహిక ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు ఏదురుకునే అవకాశం ఉందన్నారు. ఎలాంటి ప్రభుత్వాలు మతులు లేకుండా దర్జాగా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోకపోవడం గమనార్హమన్నారు. ఇకనైనా జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని కోరారు.

## నీట్ పేపర్ లీకేజి ఘటనకు మోడీ ప్రభుత్వమే బాధ్యత వహించాలి

-పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు




ప్రజా స్వేచ్ఛ-/హన్మకొండ ప్రతినిధి

దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ పరీక్ష పేపర్ లీకేజీ ఘటనకు కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు డిమాండ్ చేశారు.శనివారం హనుమకొండ లోని అశోక సెంటర్ లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు నీట్ పేపర్ లీకేజీ ఘటనపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు ప్లే కార్డ్స్ చేత పట్టి నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా బి. నరసింహారావు మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీ మీద ప్రధానమంత్రి మోడీ స్పందించాలని, నీట్ బాధిత విద్యార్థులకు న్యాయం చేయాలని,సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ చేపట్టాలని, పేపర్ లీకేజీకి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని,నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టి ఎ) ను వెంటనే రద్దు చేయాలని, పేపర్ లీక్ అయిన రాష్ట్రాలలో నీట్ పరీక్ష మళ్లీ రీ కండక్ట్ చేయాలని, నేడు శాంతియుతంగా కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ఇంటి ని ముట్టడించిన పి.డి.ఎస్.యు. ఇతర విద్యార్థి సంఘ నాయకుల పై ఎలాంటి కేసులు నమోదు చేయకుండా తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. నాయకులు వై.దీపక్ మహేంద్ర, ఏ. గోపీచంద్,వి. రాజు,సాయి చరణ్, నాని,గణేష్,శృతి,అనిత,ప్రణవి, కీర్తిక,కృషిక, అనిత, స్పందన,ప్రియ, ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

## రామప్ప,గణపేశ్వరాలయాలను సందర్శించాలి...

-కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ ని కోరిన బీజీవైఎం నాయకులు...

ప్రజా స్వేచ్ఛ-/ భూపాల్ పల్లి:



కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని కరీంనగర్ లోని పార్లమెంటు కార్యాలయం లో బీజేవైఎం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా యునెస్కో ప్రపంచ వారసత్వ సంపద గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం తో పాటు ఘనపురం కోట గుళ్ళు గణపేశ్వరాలయాలను ఒక్కసారి సందర్శించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తప్పకుండా సమయం చూసుకొని వస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ఎరుకల గణపతి , బీజేవైఎం కళాశాలాల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్, బీజేపీ మండల నాయకులు మదాస్ మొగిలి , బీజేవైఎం నాయకులు చెలుమాళ్ల ప్రవీణ్ , తదితరులు ఉన్నారు.

## హామీలను నెరవేర్చడంలో వెనక్కు తగ్గే ప్రసక్తే లేదు

-వచ్చే నెల నుంచి రూ.31 వేల కోట్లతో రుణమాఫీ అమలు
-నేలకొండపల్లి మండల పర్యటనలో మంత్రి పొంగులేటి

ప్రజా స్వేచ్ఛ-ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా



నేలకొండపల్లి : పేదలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఇందిరమ్మ ప్రభుత్వం వెనక్కు తగ్గే ప్రసక్తే లేదని, ఎన్నికల సమయంలో ఏ హామీలను ఇచ్చామో వాటన్నింటిని విడతల వారిగా నెరవేర్చేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండల పర్యటనలో భాగంగా మోటాపురం, శంకరగిరి తండా, రాజేశ్వరపురం, అమ్మగూడెం, కోరట్లగూడెం, కోనాయిగూడెం, అరెగూడెం, ఆచార్లగూడెం, బోదులబండ, మంగ్రాజుపల్లి తదితర గ్రామాలను సందర్శించారు. ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ కోసం అన్ని సమకూరుస్తున్నామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో వచ్చేనెల జూలై నుంచి రుణమాఫీ అమలవుతుందని తెలిపారు. రూ.31 వేల కోట్లతో రైతుల రుణమాఫీ జరుగుతుందని వెల్లడించారు. ప్రభుత్వం చేయబోయే రుణమాఫీని తట్టుకోలేక ప్రతిపక్షం వాళ్లు నోరుజారి ఏవేవో మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు పేదవాళ్లలో అతిపేదవాళ్లకు ముందు మంజూరు చేస్తామన్నారు. లిఫ్ట్ లు రిపేరు చేయించి రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. రాజేశ్వరపురం గ్రామంలో నేలకొండపల్లి మండల కళ్యాణ లక్ష్మి లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ పర్యటనలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష లీకేజీ దోషులను కఠినంగా శిక్షించాలి...

- సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలి
-పేపర్ లీకేజ్ పై నరేంద్ర మోడీ బాధ్యత వహించి దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలి
-నీట్ పరీక్ష నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వాలకి అప్పగించాలి.
- సిపిఎం మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య...




ప్రజా స్వేచ్ఛ- ప్రతినిధి/వర్ధన్నపేట

నీట్ పరీక్ష లీకేజీపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి దోషులను శిక్షించాలని సిపిఎం మండల కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన నీట్ పరీక్ష లీకేజీ పై తక్షణమే నరేంద్ర మోడీ ప్రభుత్వం స్పందించి నిందితుల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.నీట్ పరీక్ష రద్దుచేసి మళ్లీ నిర్వహించాలన్నారు. దేశ భవిష్యత్తుతో మోడీ చలగాటమాడడం సరికాదన్నారు. బిజెపి అధికారంలో ఉన్నటువంటి రాష్ట్రాల్లోనే ఎందుకు పేపర్ లీకేజీలు అవుతున్నాయని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా పరీక్ష కన్నా ముందే పేపర్ల లీకేజ్ అవుతుంటే ఆట బొమ్మలాడుతున్నట్లుగా వ్యవహరించే తీరు సరైన పద్ధతి కాదని ఆయన హెచ్చరించారు. దేశంలో మోడీ ప్రభుత్వం విద్యారంగాన్ని గాలికి వదిలేసి మాయల పకీరు మాటలు చెప్పుతూ పూట గడపాలని చూస్తుండటం సరికాదన్నారు.ఇప్పటికైనా నీట్ పరీక్షను రద్దుచేసి బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. పరీక్ష నిర్వహణ రాష్ట్రాలకు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు.

## సెంట్రల్ జోన్ డీసీపీ సలీమా కు శుభాకాంక్షలు తెలిపిన మీర్జా ఉమయిర్...

ప్రజా స్వేచ్ఛ- ప్రతినిధి/వరంగల్ :

సెంట్రల్ జోన్ డీసీపీ గా ఇటీవల భాధ్యతలు చేపట్టిన ఐపీఎస్ సలీమా ను వరంగల్ జిల్లా వాయిస్ ఆఫ్ మీడియా నేషనల్ జర్నలిస్ట్ యూనియన్ ,వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ మీర్జా ఉమయిర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఘనంగా మోత్కూరి రాముకి సన్మానం



ప్రజా స్వేచ్ఛ- ప్రతినిధి/హన్మకొండ

హన్మకొండ లోని సాయిబాబ దేవాలయ కమిటీ హాల్ లో యోగా దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నగర యోగా గురువులు,సంఘ సేవకులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా సంఘ సేవలో ముందువరుసలో నడుస్తున్న శ్రీ భువనేశ్వరి చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక చేర్మేన్ మోత్కూరి రాము, సంఘ ప్రధాన కార్యదర్శి కంచనకుంట్ల పద్మజ లను సాయిబాబా దేవస్తాన చైర్మన్ హరగోపాల్, దర్మకర్తలు నిమ్మల శ్రీనివాస్, సదానందం ప్రశంసా పత్రం అందజేసి,ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి అధ్రక్షులు సత్యనారాయణ రెడ్డి, కరూర్ వైశ్యా బాంక్ మేనేజర్ అల్లాడి ప్రవీన్ కుమార్, ట్రస్టు సభ్యులు చంద్రకళ, స్వరూప, సుజిత, సుజిత తదితరులు పాల్గొన్నారు.

# దొంతి మాధవరెడ్డి కి మంత్రి వర్గంలో చోటు కల్పించాలి

ప్రజా స్వేచ్ఛ- ప్రతినిధి/నర్సంపేట

వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షుడు, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మంత్రివర్గంలో చోటు కల్పించాలని యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లా గౌడ్ అన్నారు శనివారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలబడ్డ నిఖార్సైన కాంగ్రెస్ సీనియర్ నాయకుడనీ కాంగ్రెస్ పార్టీ లో క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు ఉన్న నాయకుడని అన్నారు.పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా కాంగ్రెస్ పార్టీ కోసం నిత్యం కష్టపడుతూ కార్యకర్తల వెన్నంటే ఉంటూ.. కార్యకర్తలను కుటుంబ



సభ్యుల్లా కాపాడుకుంటూ వస్తున్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి మంత్రివర్గ విస్తరణలో చోటు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడే వారిని అధిష్టానం గుర్తించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మండల్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పల్స ప్రశాంత్ గౌడ్ ,ఎన్ ఎస్ యు ఐ ఖానాపూర్ మండల అధ్యక్షుడు భూక్య అనిల్ నాయక్, సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ మంగలవారిపేట నరేష్,బుధరావుపేట చెడిపాక వినోద్,ధర్మరావుపేట లెంకలపల్లి రవికుమార్,నాజీతండా గూగులోత్ శ్రీకాంత్,మనుబోతులగడ్డ రఘు,అశోకనగర్ వజ్జ శ్రావణ్,మండల్ యూత్ నాయకుడు బొల్లం హరీష్,యువజన కాంగ్రెస్ బుధరావుపేట అధ్యక్షుడు మొలకల మురళి ఉపాధ్యక్షుడు మహమ్మద్ నజీర్,అక్రమ్, షరీఫ్, తరుణ్, ప్రకాష్,జీలని,తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజా స్వేచ్ఛ- ప్రతినిధి/వర్ధన్నపేట

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి బాంబులు కాల్చి కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. రైతులకు ఒకే దఫా రెండు లక్షల రుణమాఫీ చేస్తున్న సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు ఐనవోలు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి టిపిసిసి ఎస్టీ సెల్ కోఆర్డినేటర్ రాయపురం సాంబయ్య హాజరై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలతో కలిసి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు జాతర భాస్కర్, ఎంపీటీసీలు మౌనిక దేవేందర్ ,జట్టబోయిన



రాజు, మహిళా మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇల్లందుల ఎలిసా, ఎంపిటిసి కొత్తూరు కల్పన మధుకర్, జెట్టబోయిన లక్ష్మి కుమారుస్వామి,ఎస్సీ సెల్ అధ్యక్షులు యాకరా సాంబయ్య, బీసీ సెల్ సీనియర్ నాయకులు పోలేపల్లి బుచ్చిరెడ్డి, అధ్యక్షులు రావుల రవికుమార్, మైనార్టీ జిల్లా నాయకులు ఎండి రఫీ,పల్లకొండ రమేష్ ,గిరిక రాజు ,ఇల్లందుల సారయ్య ,పైండ్ల సంపత్, మదూరు మల్లేశం, చిర్ర శ్రీనివాస్ గౌడ్, కొత్తూరు ప్రతాప్ ,ఆరూరి అశోక్, మానుపాటి రాజు, మాజీ సర్పంచులు బరిగెల ఆరోగ్యం,కత్తి దేవేందర్ గౌడ్,గడ్డం యాదగిరి బరిగల కుమార్, ఆరూరి అశోక్, కంజర్ల రాజు, రిపీక ఎల్లస్వామి, రవి, భాస్కర్, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాను వ్యాపారం చేస్తున్న ఏకశిల పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

-విద్యా శాఖ అదేశాలు భేఖాతర్ ఏకశిల యాజమాన్యం
-పట్టించుకోని డీఈవో , ఎంఈఓ లు
-ప్రవేట్ పాఠశాలలతో కుమ్మక్కైన డి ఈ ఓ
-ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు

ప్రజా స్వేచ్ఛ్ /మహబూబాబాద్

ప్రభుత్వ,విద్యా శాఖ అధికారులు నిబంధనలను పట్టించుకోని ఏకశిల పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అక్రమంగా పుస్తకాలు అమ్ముతున్న ఏకశిల పాఠశాల పుస్తకాలను అమ్ముతున్న గదిలో ధర్నా నిర్వహించారు.. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ... డి ఈ ఓ నిన్ననే పత్రిక ప్రకటన



ఇచ్చిన ఏమాత్రం లెక్కచేయకుండా పుస్తకాలు అమ్ముతున్నారని అన్నారు..రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మహబూబాబాద్ జిల్లాలో కనీసం విద్యా శాఖ చర్యలు తీసుకోవడం లేదు అని అన్నారు. పాఠశాల యాజమాన్యం పుస్తకాలతో పాట స్టేషనరీ,టైలు,యూనిఫాం అమ్ముతున్న డి ఈ ఓ ఏమాత్రం స్పందించడం లేదు అన్నారు..మహబూబాబాద్ జిల్లా విద్యాలో వెనుకబాటు తనానికి ఇలాంటి డి ఈ ఓ లే కారణం అని అన్నారు...ఎన్ని సార్లు సమస్యలు చెప్పిన మమూళ్ల మత్తులో విద్యా శాఖ అధికారులు ఉన్నారని మండిపడ్డారు..ఇప్పటికైన అధికారులు స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా మహ-బాద్ డీఈవో మీద నిరసనలు తెలియజేస్తామని హెచ్చరించారు..కలెక్టర్ గారు ఈ విషయంలో చొరవ చూపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గుగులోత్ సూర్య ప్రకాశ్,గందసిరి జ్యోతి బసు,బానోత్ సింహాద్రి, రాకేష్,వీరెందర్ తదితరులు పాల్గొన్నారు


# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం...



ప్రజా స్వేచ్ఛ-ప్రతినిధి/వర్ధన్నపేట

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు చిత్రపటాలకు కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పంతిని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మదూరి మల్లేష్ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు పాలాభిషేకం చేసినట్లు తెలిపారు. రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఒకే దఫా రెండు లక్షల రుణమాఫీ చేయాలని నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషకరమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రైతుల పక్షాన సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు చిర్ర శ్రీనివాస్ గౌడ్ ,పంతిని గ్రామ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మదూరి రాజు(చిన్న), నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ద

# తెలంగాణ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ గా అడ్వకేట్ కందుకూరి రజినీకాంత్




ప్రజా స్వేచ్ఛ- /హన్మకొండ ప్రతినిధి

లీగల్ హ్యూమన్ రైట్స్,ఆర్టిఐ డిపార్ట్మెంట్ తెలంగాణ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ గా అడ్వకేట్ కందుకూరి రజినీకాంత్ ను తెలంగాణ రాష్ట్ర లీగల్ సెల్ ఛైర్మెన్ పొన్నం అశోక్ గౌడ్ నియమించి శనివారం గాంధీ భవన్ లో నియామక పత్రాన్ని అందచేశారు. రజినీకాంత్ లీగల్ సెల్ బలోపోతానికి కృషి చేయాలనీ కోరారు. అనంతరం మాట్లాడుతూ రజినీకాంత్ కుటుంబ నేపధ్యం చూస్తే వారి తాతయ్య హనుమకొండ జిల్లా గోపాలపురం గ్రామానికి దాదాపు 20 సంవతరాలు సర్పంచిగా, ఎ ఎం సి డైరెక్టర్ గా, వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ డైరెక్టర్ గా, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ గా సేవలను అందించారు, అంతే కాకుండా మాజీ మంత్రులు హయాగ్రీవాచారీ, పి వి రంగారావు లకు ప్రధాన అనుచరులు గా నమ్మకంగా వున్నారు.వారి బాబాయ్ కందుకూరి పూర్ణచందర్ టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ జాయింట్ కన్వినర్ గా వున్నారని, రజినీకాంత్ లీగల్ సెల్ బలోపోతానికి కృషి చేయాలనీ కోరారు.రజినీకాంత్ గతంలో గ్రేటర్ వరంగల్ జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గా రెండుసార్లు సేవలందించారు,56 వ డివిజన్ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కార్పొరేటర్ గా పోటీ చేసినారు.ఈ సందర్భంగా కందుకూరి రజినీకాంత్ మాట్లాడుతూ...ఈ నియామకానికి సహకరించిన రాహులుగాంధీ, సోనియా గాంధీ, మల్లికార్జున కార్గే,టీపీసీసీ అధ్యక్షులు,ముఖ్యమంత్రి రేవంతరెడ్డి,ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే,హనుమకొండ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వర్ దంపతులకి కృతజ్ఞత లు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో మాలల పాత్ర మరువలేనిది.

-జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య



ప్రజా స్వేచ్ఛ-/భద్రాద్రి ప్రతినిధి /

తెలంగాణ లోని మూడు పార్లమెంటు రిజర్వుడు ఎస్సీ నియోజక వర్గాల్లో బి. జె.పి పార్టీ ఒక్క సీటు గెలవకుండ మాల మహానాడు కృషి చేసింది. మాల మహానాడు జాతీయ అధ్యక్షులు, మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ జి. చెన్నయ్య పేర్కొన్నారు శనివారం నాడు మాల మహానాడు జాతీయ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో చెన్నయ్య మాట్లాడుతూ తెలంగాణ లో దళితుల తో పాటు అన్ని వర్గాల ప్రజలు రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచి కాంగ్రెస్ పార్టీని గెలిపించారని, రాజ్యాంగాన్ని మారుస్తమ్మన్న నేతలను తిరిగి రాజ్యాంగమే మనకి రక్ష అనేలా చేయగలిగామని తెలంగాణ తో పాటు దేశవ్యాప్తంగా దళితులు బిజెపి ని నమ్మలేదని దేశవ్యాప్తంగా రిజర్వుడు నియోజకవర్గాల్లో విపక్ష పార్టీలే విజయం సాధించాయని చెన్నయ్య అన్నారు ఈ విలేకరుల సమావేశంలో మాల ప్రజా సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్లు బూర్గుల వెంకటేశ్వర్లు, గోపోజు రమేష్ , మన్నే శ్రీదర్ రావు, మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు తాలుక రాజేష్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు భైండ్ల శ్రీనివాస్, నాయకులు గోకుల కళ్యాణ్, కనకం ఎల్ల స్వామి,గోవిందు, కమల్ ఆదర్శ్, కృష్ణ అనిల్, రాకేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం, మాట తప్పని కాంగ్రెస్

- మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.. పోట్ల కిరణ్ కుమార్



ప్రజా స్వేచ్ఛ–/తిరుమలాయపాలెం జూన్ 23 : రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని, రైతుల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెసు మండల పార్టీ నాయకులు పోట్ల కిరణ్ కుమార్ అన్నారు. పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ! ఎన్నికల ముందు మే6న రాహుల్ గాంధీ వరంగల్ ప్రకటించిన రైతు డిక్లరేషన్ ప్రకారం రైతు రుణమాఫీకి రేవంత్ సర్కార్ శ్రీకారం చుట్టిందన్నారు. 21.06.24 శుక్రవారం తెలంగాణ సర్కార్ క్యాబినెట్లో రైతులందరికీ ఒకే దఫా రెండు లక్షల రూపాయల రుణమాఫీకి ఆమోదం తెలపడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేసారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 400 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లు వచ్చిన ఉచిత కరెంటు బిల్ వంటి ప్రజాకర్షగా పథకాలతో ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ప్రజా పరిపాలనలోదేశం దృష్టిని ఆకర్షించిందనీ కిరణ్ కుమార్ అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ భవిష్యత్తును బంగారమయం చేసేందుకు, రేవంత్ సర్కార్ సుదీర్ఘ ప్రణాళికలు రచిస్తుందన్నారు. ఈ సందర్భంగా రైతులందరికీ ఒకే దఫా రైతు రుణమాఫీ చేసేందుకు సిద్ధమైన సీఎం రేవంత్ రెడ్డి , మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు కాంగ్రెస్ సర్కారుకు పోట్ల కిరణ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఒక్క వాట్సప్ మేసేజ్.. ఆ కుటుంబానికి అండగా నిలిచింది..

**-మల్లానాయక్ కుటుంబానికి భరోసా కల్పించిన పూర్వ విద్యార్థులు**
**-కుటుంబాన్ని పరామర్శించి రూ.85,409 అందజేత**
**-విరాళాల సేకరణలో గుగులోతు సుందర్ కీలకపాత్ర**



ప్రజా స్వేచ్ఛ– గూడూరు మండలం చక్రుతండా గ్రామంలో తోటి స్నేహితుడు మృతిచెందాడు. కుటుంబం దిక్కులేనిదైంది. కుటుంబ పెద్ద మృతిచెందడంతో కుటుంబ భారంగా మారింది. కనీసం గుంట భూమి లేని పరిస్థితి. పేదరికంలో ఉన్న ఆ కుటుంబానికి ఇంటి పెద్ద ఆకాల మరణంతో ఉక్కిరిబిక్కిరవుతున్న పరిస్థితుల్లో ఆ కుటుంబాన్ని చూసి మృతుడి క్లాస్ మేట్ గుగులోతు సుందర్ చలించాడు. ఆ కుటుంబానికి ఏదో ఒక సాయం చేయాలని నిశ్చయించుకున్నాడు. అనుకున్నదే తడువుగా తన ఫోన్ తీశాడు. '2003%–%2024 పదో తరగతి బ్యాచ్' అనే వాట్సప్ గ్రూపులో ఓ మేసేజ్ పెట్టాడు. 'మన తోటి స్నేహితుడు చెందాడు.. అతడి కుటుంబానికి మన అవసరం ఉందని' ఒక్క మేసేజ్ పంపించాడు. అంతే.. ఆ మేసేజ్ చూసిన ఒక్కొక్కరూ వెంటనే స్పందించారు. ఆ కుటుంబానికి తమ వంతుగా సాయం ఉందామని సమాధానం ఇచ్చారు. తమకు తోచిన సహాయాన్ని నగదు రూపంలో జమ చేసి శనివారం గూడూరు మండలంలోని చక్రుతండా గ్రామానికి చెందిన అజ్మీర మల్లానాయక్ కుటుంబానికి అందజేశారు. మల్లానాయక్ ఇటీవల అకాల మరణం చెందాడు. అయితే మొత్తం రూ.85,409 లను మల్లానాయక్ కుటుంబానికి స్నేహితులు సాయం అందజేయడంలో సుందర్ కీలక పాత్ర వహించాడు. తాను పెట్టిన ఒక్క మేసేజ్ తో తోటి స్నేహితులు స్పందించేలా చేశాడు. ఆపదలో ఉన్న క్లాస్ మేట్ కుటుంబానికి అండగా ఉందామనే ఆలోచనను తోటి స్నేహితుల్లో రెకెత్తించడంలో సఫలీకృతుడైన సుందర్ ను 2003%–%2004 పదో తరగతి బ్యాచ్ మనసారా అభినందిస్తోంది. వాట్సప్ గ్రూపులో ఉన్నామనే కాదు.. ఎవరికైనా ఆపదొస్తే ఉంటామనే భరోసాను కల్పించాడువాట్సప్ హాట్సాఫ్ టు సుందర్.శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో సుందర్ తో పాటు పూర్వ విద్యార్థులు ప్రేమ్ రాజ్, చీర కుమార్, భూక్య దేవ, తేజావత్ చందర్, గుగులోతు సుందర్, తేజావత్ కోటియా, బానోతు వనిత, భూక్య మంగీలాల్, బలసకూరి సంపత్, కుంచపు సాంబయ్య, గుండెల వీరన్న, కాయితోజు బిక్షపతి, నల్లగొండ అనిల్, ఇస్లావత్ భోజ్యా, శేషనాల అశోక్, ముయ్యబోయిన సురేష్, అజ్మీర ఈశ్వర్, అజ్మీర సునీత.. %హాెN% జలీల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## చనిపోయిన నిరుపేద స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం





గూడూరు ప్రజా స్వేచ్ఛ

గూడూరు కు చెందిన 2003 2004 పదవ తరగతి చదివిన స్నేహితులు తమ స్నేహితుడు మల్ల నాయక్ గ్రామం చక్రు తండ మండలం గూడూరు తన ఆర్థిక పరిస్థితులు కారణంగా మనోవేదన గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతని మరణంతో చలించిన మిత్రులు ఆ కుటుంబానికి అండగా నిలబడాలని తమవంతుగా సహాయం రూపేనా 85 వేల రూపాయలు మిత్రుని కుటుంబ సభ్యులైన భార్యకు ముగ్గురు పిల్లల భవిష్యత్తుకై తమ వంతుగా సాయం చేయడం జరిగింది. నిరుపేద కుటుంబానికి చెందిన మిత్రునికి ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరుకుంటూ భవిష్యత్తులో కుటుంబానికి సంబంధించిన ఎలాంటి అవసరం ఉన్న సహాయం చేయడానికి మిత్ర బృందమంతా సిద్ధంగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో నల్లగొండఅనిల్ షేక్ జలీల్ పాషా కుంచపు సాంబయ్య బలుసుకురిసంపత్. వనిత. చీర కుమార్ .చందర్.దేవా. కోటియా. సుందర్. సురేష్. వీరన్న. అశోక్. తదితర మిత్రులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర అలివేలు మంగ పద్మావతి సమేత కళ్యాణం



వలిగొండ ప్రజా స్వేచ్ఛ

మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ వెంకటేశ్వర అలివేలు మంగ పద్మావతి స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం అంకురార్పణ హోమం ధ్వజారోహణం గరుడ ముద్ద కార్యక్రమాలు నిర్వహించి అనంతరం వేద పండితుల చే స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా వాయిద్యాలతో జరిగింది ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి ప్రతి సంవత్సరం వెంకటాపురం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర పద్మావతి అలివేలుమంగ సమేత కళ్యాణం ఘనంగా నిర్వహించుకుంటామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి సల్వాది మోహన్ బాబు గ్రామ పెద్దలు కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి సుదర్శన్ నాగయ్య కొత్త రామచంద్రం అర్చకులు ఆలయ సిబ్బంది గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారులి

## జింకల బెడద నుండి రైతులు పండించిన పంటను కాపాడండి

**-మండలంలో ఉన్న అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి**
**-చెడి పోయిన రోడ్లను మారమ్మత్తులు చేపట్టాలి**
**-నల్గొండ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం లో మర్రిగూడ మండల ప్రజల సమస్యలపై మాట్లాడుతున్న నల్గొండ జిల్లా ఫైనాన్స్ కమిటీ మెంబర్ జెడ్ పి టి సి పాశం సురేందర్ రెడ్డి**



మర్రిగూడ ప్రజా స్వేచ్ఛ– ప్రజల సమస్యలను పరిష్కరించాలని నల్గొండ జిల్లా ఫైనాన్స్ కమిటీ మెంబెర్ జెడ్ పి టి సి పాశం సురేందర్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలో జిల్లా పరిషత్ సమావేశం మందిరంలో సర్వసభ్య సమావేశ జరిగింది ఈ సమావేశానికి పరిషత్ ఛైర్మెన్ బండ నరేందర్ రెడ్డి అధ్యక్షత వహించారు ముఖ్య అతిధులుగా రాష్ట్ర సీని అటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి మరియు మండలి ఛైర్మెన్ సుకెందర్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మర్రిగూడ మండలంలో ఉన్న దామెర భీమనపల్లి, కమ్మగూడ, లెంకలపల్లి, సరంపేట, ఇందుర్తి, రాంరెడ్డి పల్లి, గ్రామాల పరిసర ప్రాంతాలలో వేలాది జింకలు విచ్చల విడిగా రైతులు వేసిన పంట చేనులలో చొరబడి పంటను నాశనం చేస్తున్నాయని వాటి బెడద నుండి పంటలను కాపాడాలని అదేవిదంగా వందలాది జింకలు వీధి కుక్కల దాడిలో మృత్యు వాత పడ్డాయాని సభ దృష్టికి తీసుకువచ్చారు వన్య ప్రాణులను జింకలను సురక్షిత ప్రాంతాలకు తరలించి కాపాడలని కోరారు. మండలంలో కొన్ని పాఠశాల ల్లో మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్న విషయాన్నీ గుర్తు చేసారు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. వరద నీరుతో కొన్ని గ్రామాలలో ప్రధాన రహదారులు చెడిపోయి ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని రోడ్ల ను వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని అధికారులను కోరారు ఈ యొక్క సమస్యలపై అధికారులు స్పందిస్తూ వెంటనే పరిషరిస్తామని జెడ్ పి టి సి సురేందర్ రెడ్డి కి హామీ ఇచ్చారు.

## సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి



శేరిలింగంపల్లి ప్రజా స్వేచ్ఛ

శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఖాజాగూడ లో గల సాయి ఐశ్వర్య కాలనీ లోని సాయిబాబా దేవాలయంలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి ప్రత్యేక అర్చనలు నిర్వహించి స్వామి ఆశీర్వచనాలు అందజేశారు.అనంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ భగవంతుడి ఆశీస్సులతో ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. ఆలయాలు మానసిక ప్రశాంతతకు ఎంతగానో దోహదపడతాయని, గచ్చిబౌలి డివిజన్ లో ఆలయాల అభివృద్ధికి తన వంతు కృషి ఎల్లప్పుడూ చేస్తానని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం లో సాయిబాబా ఆలయ చైర్మన్ నర్సింహా మూర్తి, అశోక్ రాజు,రమణి సాయి ఐశ్వర్య కాలనీ కమిటీ సభ్యులు, అమిత్ భరద్వాజ్,భాగ్య లక్ష్మి, రామ చంద్ర రావు,విజయ కుమార్,రమణి గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి సీనియర్ నాయకులు, నర్సింగ్ నాయక్ స్థానిక నేతలు,దేవాలయ కమిటీ సభ్యులు,భక్తులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిసిన జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులు



భువనగిరి ప్రజా స్వేచ్ఛ– జాతీయ ఆరోగ్య మిషన్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలనీ, రెగ్యులర్ చేసే అంత లోపు అప్పటి వరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, 510 జీవోలో 4,000 మందికి బీఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయం చేసిందని వెంటనే 4,000 మందికి వేతనాలు పెంచాలని న్యాయం చేయాలని శనివారం ఎమ్మెల్యే ని కలవడం జరిగింది. ఎమ్మెల్యే కి కోరుతూ 510 %+ూ% లో మిస్సయిన 4000 మంది ఉద్యోగులందరికీ క్యాడర్ ఫిక్సేషన్ చేయాలని , గ్రాస్ శాలరీ= హెచ్ ఆర్ ఏం డిఏంటి ఏ పాలసీ అమలు చేయాలని , మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజులు సెలవులు మంజూరు చేయాలని, హెల్త్ కార్డ్స్ వెంటనే విడుదల చేయాలని, ఎమ్మెల్యే ని అడగడం జరిగింది. ఎమ్మెల్యే సానుకూలం గా స్పందించి మీ సమస్యలు త్వరలోనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళతాం అని మాట ఇవ్వటం జరిగింది.

# మతం పేరుతో రాజకీయాలు చేసే పార్టీలన్నీ మతోన్మాద పార్టీలే!

**-.సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్**




**తిరుమలాయపాలెం ప్రజా స్వేచ్ఛ**

మతం పేరుతో రాజకీయాలు చేసే పార్టీలన్నీ మతోన్మాద పార్టీలే అని, ఈ మతోన్మాద రాజకీయాలు వెనక్కి కొట్టే దానికోసం ఎన్ని త్యాగాలకైనా కార్యకర్తలు సిద్ధపడతారని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్ అన్నారు. స్థానిక తిరుమలాయపాలెంలో సిపిఎం పార్టీ మండల స్థాయి శిక్షణ తరగతులు తుళ్లూరు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగా యి. ఈ సందర్భంగా శనివారంరోజు ఉదయం మతం మతోన్మాదం అనే అంశంపై క్లాసును సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ శిక్షణా తరగతిలో బోధించారు. ఈ క్లాస్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో బిజెపి ,ఆర్ఎస్ఎస్ మతోన్మాద రాజకీయాలు చేస్తున్నాయని , చరిత్రను వక్రీ కరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే పని చేసి మెజార్టీ మతోన్మాదానికి పాల్పడుతున్నాయని అందుకే బిజెపి ఆర్ఎస్ఎస్ ఎత్తుగడలను తిప్పికొట్టే దానికి కమ్యూనిస్టు కార్యకర్తలు సిద్ధం కావాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. స్వతంత్ర పోరాటంలో ఎట్లాంటి త్యాగాలు చేయని, అసలు పోరాటంలోనే పాల్గొనని బిజెపి, ఆర్ఎస్ఎస్ లాంటి మతోన్మాదసంస్థలు ఈరోజు దేశభక్తి గురించి మాట్లాడుతూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయని ఆయన అన్నారు. నిజమైన దేశభక్తి కలిగిన వారు కమ్యూనిస్టులని ఆ రోజు నుంచి ఈరోజు వరకు దేశం కోసం ప్రజల కోసం త్యాగాలు చేసింది కమ్యూనిస్టులని, అనేకమంది ఆణిముత్యాలైన కార్యకర్తలను కోల్పోయామని ఆయన అన్నారు. అందుకే ప్రజల రక్షణ కోసం ఏ త్యాగనికైనా కమ్యూనిస్టు కార్యకర్తలుసిద్ధపడాలని ఆయన ఈ సందర్భంగా కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రెండో పూట క్లాసు పార్టీ నిర్మాణం ను సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను బోధించారు. ఈ క్లాస్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో స్థానిక సమస్యల పైన , గ్రామంలో వచ్చే ప్రతి సమస్యకు పరిష్కారం కోసం ఉద్యమాలు చేసినప్పుడు వెంట ఉంటారని, అందుకే ప్రజా సమస్యల మీద వెనకడుగు వేయకుండా పోరాటాలు నిర్వహించాలని అన్నారు. పార్టీ నిర్మాణాన్ని పెంచుకోవడం కోసం వివిధ ప్రజాక్షేత్రాల్లోకి వెళ్లేదని ప్రజా సంఘాలు బలపరి చేసుకోవాలి ఆయన అన్నారు. ప్రజా సంఘాల బలోపేతం ద్వారా పార్టీ నిర్మాణాన్ని పెంచుకోవచ్చని ఆయన సందర్భంగా. పార్టీ నిర్మాణం బలంగా ఉంటేనే ఎన్నికల్లో విజయాలు సాధించవచ్చునని సందర్భంగా గుర్తు చేశారు. అందుకే పార్టీ నిర్మాణం కోసం కార్యకర్తలు అందరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ క్లాసుల్లో సిపిఎం మండల నాయకులు వేగినట్టు వెంకటరావు, పద్మనాభుల సుధాకర్, కొలిచలం స్వామి, నిరుసుల వెంకటేష్ ,నాగాటి సురేష్, దొండేటి సుగుణమ్మ, దాసరి మహేందర్, యాదగిరి, ప్రసాద్, కొమ్ము వెంకన్న, మద్దినేని శీను, ఉప్పుల పుష్పమ, ఉపేందర్ రెడ్డి, ఉపేందర్, మండల మండల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మీసేవ నిర్వాహకులతో సమావేశం నిర్వహించిన ఎమ్మార్వో





**సైదాబాద్ ప్రజా స్వేచ్ఛ**

సైదాబాద్ తాసిల్దార్ ఆఫీసులో మీ సేవా నిర్వాహకులతో సమావేశం నిర్వహించిన ఎమ్మార్వో జయశ్రీ మాట్లాడుతూ సూచనలు చేసినారు.. 1.సిటీజెన్ చార్టర్‌ను ఖచ్చితంగా ప్రదర్శించండి మరియు అనుసరించండి. 2.రోజూ కార్యాలయంలో దరఖాస్తుల సమర్పణ. 3.ఆన్‌లైన్‌లో అవసరమైన అన్ని పత్రాలను అప్‌లోడ్ చేయడం. 4.రసీదులు నిర్దేశించిన పద్ధతిలో మాత్రమే ఇవ్వాలి. 5. దరఖాస్తుదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోండి.. 6. ప్రతినెలా 5వ తేదీన మీసేవ ఆపరేటర్లతో సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. మీ సేవా నిర్వాహకులు ఈ క్రింది సమస్యలపై తమ ఆందోళనలను లేవనెత్తారు.. 1. NCL,GAP మరియు మైనారిటీ సర్టిఫికెట్లు వంటి దరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా ఇవ్వబడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో సైదాబాద్ మండల పరిధిలోని మీసేవ నిర్వాహకులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**వలిగొండ ప్రజా స్వేచ్ఛ**

వలిగొండ మండల కేంద్రంలో రైతులందరికీ ఒకేసారి రెండు లక్షల వరకు రుణమాఫీ చేయడానికి నిర్ణయించినందున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద పాలాభిషేకం చేశారు. రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఒకే దెబ్బ రుణమాఫీ చేయాలని నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషకరమని, ఈ సంతోషకరమైన వార్తతో రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జేజేలు పలుకుతున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి బత్తిని సహదేవ్ కాసుల వెంకన్న గౌడ్, రేకల ప్రభాకర్, మైసొల్ల యాదగిరి చిలుగూరు సత్తిరెడ్డి, చిట్యాల స్వామి, నారగోని ప్రమోద్, బత్తిని పాండు, దేగల అంజయ్య కాటం గణేష్, సామల సాయికుమార్ రైతులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సేఫ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్

**శేరిలింగంపల్లి ప్రజా స్వేచ్ఛ**

సురక్షితమైన త్రాగునీరు ప్రజారోగ్యానికి మనుగడకు ఎంతో అవసరం.. శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ శేరిలింగంపల్లి డివిజన్ లోగల నల్లగండ్ల వెజిటేబుల్ మార్కెట్ లో ఇండియా , ది సోషల్ ల్యాబ్ మరియు యునైటెడ్ వే ముంబై వారి సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఉచిత సేఫ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ను ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . వారితో పాటుగా డివిజన్ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ ప్రెసిడెంట్ వీరేశం గౌడ్ ఉన్నారు. అనంతరం నిర్వాహకులు కార్పొరేటర్ శాలువ కప్పి పూలమాల వేసి సత్కరించారు. ఈ



సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. సురక్షితమైన త్రాగునీరు ప్రజారోగ్యానికి మనుగడకు ఎంతో అవసరం అని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి డ్రింకింగ్ వాటర్ సౌకర్యం కల్పించినందున వారికి అభినందనలు తెలిపారు. మార్కెట్ సభ్యుల దాహార్తిని తీర్చేందుకు ఈ డ్రింకింగ్ ప్లాంట్ ఎంత గానో ఉపయోగ పడుతుందని కావున ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో రామచంద్ర మూర్తి స్వామి వారు, కాశీ విశ్వానాథం ఆడారి, మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు, శ్రీనివాస్ గౌడ్, కృష్ణ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ ఖాజా పాషా, అజీమ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, సుభాష్, రవి, మార్కెట్ కమిటీ సభ్యులు బాబు జానీ, రషీద్, ప్రభాకర్ రెడ్డి, రాజు, శంకర్, లాల, మొయిన్, రాంచందర్, షేక్ దాదు, ఆంజనేయులు, శ్రీపాల్, షరీఫ్, దత్త రెడ్డి, ఖలీద్, దస్తగిర్, యునుస్, ఎర్రన్న, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో డ్రైవర్లకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమము

**ఎల్బీనగర్ ప్రజా స్వేచ్ఛ**

వనస్థలిపురం ఆటోనగర్ లోని శ్రీనివాస ట్రావెల్స్, అండ్ టూర్స్ గ్యారేజీ లో జూన్ 22 న రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ట్రాఫిక్ సేఫ్టీ ఫోరం ఆధ్వర్యంలో వాహనాల డ్రైవర్లకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ వి. శ్రీనివాసులు, ట్రాఫిక్ డిప్యూటీ కమిషనర్ రాచకొండ, నవీన్ రెడ్డి, ఏసిపి - ట్రాఫిక్ రాచకొండ, శ్రీమతి అనుష, మోటర్ వాహన ఇన్స్పెక్టర్ ఇబ్రహీంపట్నం, కోటి శ్రీనివాసరావు శ్రీనివాస ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్, సావిత్రి రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ కోఆర్డినేటర్, శివ టిసిఎస్, జోసెఫ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా డిసిపి శ్రీనివాసులు మాట్లాడుతూ.. ప్రజల ప్రాణాలను రక్షించడంలో డ్రైవర్లది అతి ముఖ్యమైన పాత్రఅని అధిక వేగం వలన, నిర్లక్ష్యం వలన రోడ్డు ప్రమాదం ఎక్కువ జరుగుతున్నాయని తెలిపారు. మన కుటుంబం మన బాధ్యత అని ప్రతి ఒక్క డ్రైవరు బాధ్యతతో వాహనాన్ని నడపాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నవీన్ రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి మాట్లాడుతూ.. ప్రపంచాన్ని మన ముందుకు తీసుకొచ్చేవారే డ్రైవర్లు. డ్రైవర్లు






యొక్క మానసిక స్థితి, ఫిజికల్ గా బాగుంటేనే తన యొక్క డ్యూటీని సక్రమంగా నిర్వహించగలరని తెలిపారు. శ్రీమతి అనుష, మాట్లాడుతూ డ్రైవర్లు నిరంతరం వాహనాల యొక్క రిజిస్ట్రేషన్, లైసెన్సు, ఇన్సూరెన్స్ , ఫస్ట్-ఎడ్ కిట్, బ్రేక్ లైనర్స్, వైపర్ మొదలగు వాటిని సరి చూసుకోవాలని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమానికి హాజరైన డ్రైవర్లు అందరితోని ప్రమాణం చేయించారు. మేము రోడ్డు భద్రత ప్రమాణాలను పాటిస్తూ, విధిగా సీట్ బెల్ట్ పెట్టుకుని నిర్లక్ష్య ధోరణి వదిలి జాగ్రత్తగా వాహనాన్ని నడుపుతామని మనస్సాక్షిగా ప్రమాణం చేయించారు. జోసెఫ్, ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక గణాంకాల ప్రకారం భారతదేశంలో రోడ్డు ప్రమాదాల వలన రోజుకు దాదాపు 422 మరణాలు సంభవిస్తున్నాయని, తెలంగాణలో ప్రతి రోజు 50 నుండి 60 మంది మరణాలు సంభవిస్తున్నాయని తెలిపారు. రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ జనరల్ సెక్రటరీ, జాయింట్ సెక్రెటరీ, ట్రాఫిక్ ఫోరం కోటి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో నూతన మార్వెల్స్ బ్యాచ్ కు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ ట్రావెల్స్ లకు చెందిన 780 మంది డ్రైవర్లు సూపర్వైజర్స్, శ్రీనివాస ట్రావెల్స్, సూర్య ట్రావెల్స్, శ్రీజ ట్రావెల్స్ పాల్గొనడం జరిగింది.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం



**ప్రజా స్వేచ్ఛ- గంభీరావుపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో నిన్న జరిగిన రాష్ట్ర క్యాబినెట్ బేటిలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీ వేముల రేవంత్ రెడ్డి గారు ఎలక్షన్ కు ముందు రైతులకు అధికారులకు వచ్చిన తర్వాత ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానని చెప్పడం అధికారంలోకి రావడంతో ఆగస్టు 15 లోపు ఒకే విడతలో రైతులందరికీ డిసెంబర్ 12 2018 నుండి 2023 డిసెంబర్ 9 వరకు రుణాలు తీసుకున్న రైతులందరి రుణాలను చెల్లిస్తానని ఏకవాక్య తీర్మానం చేసి రైతుల కు ఇచ్చిన హామీ నీ నెరవేరుస్తున్నందున ఈరోజు గమ్మరపేట మండల అధ్యక్షుడు ఎండి హమీద్ ఆధ్వర్యంలో ఘనంగా పాలభిషేకం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సింగిల్ విండో డైరెక్టర్ మల్యాల రాజు విర్ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతి మూల రామచంద్రం జెల్ల బోదయ జంగం రాజు ఎడవైన ప్రభాకర్ లచ్చయ్య తాజుద్దీన్ భాస్కర్ నరసయ్య నరసింహులు గంగి స్వామి దేశెట్టి రాజశేఖర్ అక్క పల్లి బాలయ్య తదితరులు పాల్గొన్నారు

## ఎస్ ఎం ఫ్ జి ఉచిత సంచార్ వారి ఆధ్వర్యంలో యోగా దినోత్సవం

**-షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేత**

**రావులపాలెం ప్రజా స్వేచ్ఛ**

రావులపాలెం మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలోని పంచాయితీ వీధిలో ఉన్న కమ్యూనిటీ హాల్ రామాలయం వద్ద శుక్రవారం నాడు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్నిపురస్కరించుకుని ఎస్ ఎం ఫ్ జి ఉచిత సంచార వ్యాన్లో యోగా డే పై



అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం షుగర్, బీపీ టెస్టు చేసి ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతు ప్రతీ ఒక్కరు కూడా రోజు కొంత సమయాన్ని కేటాయించుకుని యోగా చేస్తే మానసిక ఒత్తిడిని దూరం చేస్తుందన్నారు. భారతీయ విశిష్ట సంపదయిన యోగాను దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశ్వవ్యాప్తం చేశారన్నారు. అందులో భాగంగానే ప్రతీ సంవత్సరం జూన్ 21 యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బోడపాటి మనోహర్, సంస్థ కో ఆర్డినేటర్ రాంబాబు, సిబ్బంది, గ్రామ పెద్దలు యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




Printed, published and Owned by Tarigoppula Mahender, Printers Karshak Art Printers,Hyderabad
and Published by office 2-6-376, Jaipuri Colony, Nagole Village, Uppal Mandal, District Ranga Reddy,Post GSI, 500068-Telangana
RNI No. APTEL/2012/46853. E Mail. ID: prajaswecha@gmail.com, Web Site, www.prajaswecha.com cell 9381910611,7989289492